ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| శనివారం, జనవరి 10, 2026 | సంపుటి - 22 | సంచిక 109 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

- ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు



**హైదరాబాద్, నినాదం:**

కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కల్పిస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలివిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసింది. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం

2



# ప్రాజెక్టులకు అడ్డుపడకండి

### కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం

## వివాదాలు కాదు.. పరిష్కారాలు ముఖ్యం

- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- మన సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపీ సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ సూచన

- రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభించిన రేవంత్
- గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ
- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్ ప్యూర్ రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి బ్యూరో, జనవరి 9 (నినాదం):**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు.

2





## నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్‌ది కపట ప్రేమే

- మీ మొసలి కన్నీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది
- అప్పుడు 'అశోక్ నగర్ సెంట్రల్ లైబ్రరీ' గుర్తుకు రాలేదా...?
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

**హైదరాబాద్, జనవరి 9 (నినాదం):**

'నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. పదేళ్ల కాలంలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి, నిరుద్యోగుల జీవితాలను అంధకారం చేసిన మీరు.. ఇవాళ మొసలి కన్నీరు కారుస్తుంటే మిమ్మల్ని చూసి యావత్తు తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది' అని శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు.

➤ అశోక్ నగర్ లైబ్రరీ సాక్షిగా పదేళ్లు నిరుద్యోగులను వంచించిన చరిత్ర మీది కాదా...? నాడు నోటిఫికేషన్ల పేరుతో ఊరించి, పరీక్షల పేరుతో వేధించి, నిరుద్యోగుల యవ్వనాన్ని రోడ్ల పాలు చేసింది మీరు కాదా...?

▸▸తరువాయి 2లో..

## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### డిసిఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి



**నల్లగొండ,జనవరి 9(నినాదం):**

2

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మున్సిపాలిటీల అభివృద్ధికి సర్కార్ కట్టుబడి ఉంది
- రూ. 3.17 కోట్ల పనుల శంకుస్థాపనలో మంత్రి వ్యాఖ్యలు
- గిరిజన ప్రాంతంలో జాతీయ కబడ్డీ పోటీలు గర్వకారణం
- క్రీడలను తిలకించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, జనవరి 9 (నినాదం):**

ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 3.17 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇల్లెందు మున్సిపాలిటీకి మహర్దశ పడుతుందని, పట్టణాల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని" పేర్కొన్నారు. ప్రధానంగా పట్టణంలోని 1, 4, 7, 8, 9, 18, 22, 24 వార్డులలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిధులు కేటాయించినట్లు తెలిపారు.

▸▸తరువాయి 2లో..

## వన దేవతల కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

- చరిత్రలో ప్రత్యేక మైలురాయి మేడారం
- మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ
- మంత్రి దనసరి అనసూయ సీతక్క
- సీఎం చేతుల మీదుగా 19న గద్దెల పునరుద్ధరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (ములుగు)(నినాదం):**

వన దేవతల ఘన కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలని, గిరిజన సంస్కృతి సంప్రదాయాలు, గొట్టు గోత్రాలు ఆచారాలు ప్రతిబింబించేలా ఆలయ ప్రాంగణ పునరుద్ధరణ జరుగుతున్నదని, ప్రపంచానికి ఆదివాసులు మూల పురుషులుగా ఉన్నారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం ఎస్.ఎస్.తాడ్వాయి మండలం మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మీడియా ఆత్మీయ సమ్మేళన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం 251 కోట్ల రూపాయల నిధులతో చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మేడారం జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరలో శాశ్వత ప్రతిపాదికన జరుగుతున్నా అభివృద్ధి పనులు, జాతర నిర్వహణ అంశాలు ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మీడియా ప్రతినిధులను కోరారు.

▸▸తరువాయి 2లో..

### గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా

## సస్యశ్యామలం నా కోరిక

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతు మేళాను ప్రారంభించిన మంత్రులు
- వ్యవసాయ రంగంలో దేశానికే ఆదర్శంగా భద్రాద్రి కొత్తగూడెం ఉండాలి
- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి
- పనులు ఆలస్యంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి సీరియస్

2



## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

### పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది

**రాయ్‌పూర్, నినాదం:**

2

ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు.




## డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### నియాకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు



2

## జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం
- యధావిధిగా ఫిబ్రవరి1ననే బడ్జెట్ ప్రసంగం

## టిక్కెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

లేదంటూ మండిపడింది. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించింది. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చింది. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చింది. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.




## వన దేవతల కీర్తి ప్రపంచానికి చాటి చెప్పాలి

భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా, ఇంటి ఇలావేల్పులుగా సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసిద్ధి చెందారని, ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘశుద్ధ పౌర్ణమి వెన్నెల వెలుగులలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ జిల్లా అధికారుల గౌరవ వందనంతో గిరిజన నృత్యాల తో వన దేవతలు గద్దెల పైకి రావడం తో భక్త జనం భక్తి పారవశ్యంతో పులకరిస్తారని పేర్కొన్నారు. ఈ మహాద్భుత ఘట్టం ఆవిష్కృతం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

**ముఖ్యమంత్రి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరన**

ఈ నెల 19న ఉదయం 7 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దెల పునరుద్ధరణ జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఇందుకోసం 18న సాయంత్రం ముఖ్యమంత్రి మేడారం చేరుకుంటారని, గద్దెల పునరుద్ధన ప్రారంభ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆలయ పునరుద్ధన విషయం లో గిరిజన పెద్దలతో, పూజారులతో, ఆదివాసి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని , అందరి సమ్మతి, సంతకాలతో ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జాతర నిర్వహించడం జరుగుతుందని, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జాతర లో ప్రస్తుతం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని , జాతర సమయం లో 30వేల మంది సిబ్బంది,జాతర అనంతరం 5 వేల మంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్స్ గా, 42 సెక్టార్లుగా విభజించి ప్రతి జోన్ లో 8 మంది అధికారులు ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, వరంగల్ ములుగు మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ సహాయంతో రహదారిపై నుంచి లారీని, డీసీఎంను తొలగించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్తంభించిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్యాలగూడలోని ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు ఎదురు దెబ్బలు

పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

## డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట

చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఐఖాఅ) పక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

## జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, నినాదం:

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడిరచారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండోదశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్నారు. ఏటా మాదిరి గానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడిరది. దీంతో ఆదివారమైతే బడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.

# ప్రాజెక్టులకు అడ్డు పడకండి

రంగారెడ్డి బ్యూరో, జనవరి 9 (నినాదం) :



రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. లో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా. మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు.

### గ్లోబల్ డెస్టినేషన్‌గా తెలంగాణ

హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీ పడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూల మైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్య పూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర పరిశ్రమలు & ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, టీజీ ఐఐసీ చైర్మన్ టి.నిర్మల జగ్గారెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లు పట్నం సునీత మహేందర్ రెడ్డి, తీగల అనిత హరినాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, టిజిఐఐసి వైస్ ఎండి శశాంక (ఐఏఎస్), డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షహనావాజ్ ఖాసీం, టీయూ ఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం నా కోరిక

దమ్మపేట, జనవరి 9(నినాదం):

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణతో కలిసి శుక్రవారం అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టిన రైతు మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేళాలో ఏర్పాటుచేసిన పకృతి వ్యవసాయ పరికరాలను స్టాల్స్ ను పరిశీలించారు. వ్యవసాయ రైతులకు ఉత్పాదకతను పెంచే విధంగా రాయితీపై యంత్రాలను ప్రభుత్వం అందిస్తోందని రైతులు వినియోగించుకోని అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కళాశాలలో సిసి రోడ్లు నిర్మాణం, బాలికల కోసం హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. అనంతరం దమ్మపేట మండలంలోని గుండుగులపల్లి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు.

దమ్మపేట మండలంలోని గండగులపల్లి గ్రామంలో జరుగుతున్న సీతారామ ఎత్తిపోతల పనులను మంత్రులు, ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించారు. అనంతరం నాల్గవ పంప్ హౌస్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతున్న రైతులకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలంగా చూడడమే నా కోరికని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో డిస్ట్రి బ్యాటరీ కెనాల్స్ డిపిఆర్ లేదని తమ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసామని పేర్కొన్నారు. నాల్గవ పంప్ హౌస్ నిర్మాణంతో దమ్మపేట అశ్వరావుపేట మండలాలకు గోదావరి నీళ్లు అందుతాయన్నారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆశీస్సులతో సీతారామ ప్రాజెక్టు త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణకు ప్రభుత్వం పట్టుదలగా ఉందని, సన్న కారు రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని, సంక్రాంతి పండుగ రోజు నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమల్లోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.




**పనుల ఆలస్యంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్..**

గండుగులపల్లిలోని జరుగుతున్న సీతారామ ప్రాజెక్టు పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని అధికారులను కాంట్రాక్టర్లను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మూడు నాలుగు నెలల్లో పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ బి రాహుల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లాస్థాయి ఉన్నతాధికారులు ఆయా శాఖల అధికారు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల పట్ల 'బీఆర్ఎస్'ది కపట ప్రేమే

➤ అధికారం పోగానే మీకు నిరుద్యోగులు గుర్తొచ్చారా...? రాజకీయం కోసం బురద చల్లడం మానేసి, మేము ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఒకసారి లెక్కపెట్టుకోండి. అప్పుడు తెలుస్తుంది దమ్ము ఎవరిదో.. మోసం ఎవరిదో!

➤ టీజీపీఎస్సీ క్వశ్చన్ పేపర్లను పప్పుబెల్లాల్లా బజార్లో పెట్టి అమ్ముతుంటే... కళ్ళు అప్పగించి చూసింది మీరు కాదా? 'లీకేజీ'లతో లక్షలాది మంది నిరుద్యోగుల ఉసురు పోసుకున్న పాపం మీది కాదా?

➤ గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షను కూడా సక్రమంగా నిర్వహించలేని అసమర్థత మీది. రెండు సార్లు ప్రిలిమ్స్ రద్దు కావడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగులు మానసిక వేదనకు గురయ్యారు. అప్పుడెందుకో మాట్లడలేదు...?

➤ మేము అధికారంలోకి రాగానే ఉద్యోగ భర్తీని మీలా 'లైట్'గా తీసుకోలేదు. ఒక 'పవిత్ర కార్యం'గా తీసుకున్నాం. ఎక్కడా ఎలాంటి లీకేజీలకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఇప్పటికే 70 వేల మందికి ప్రభుత్వోద్యోగాలు కల్పించి.... 'తెలంగాణ రైజింగ్'లో భాగస్వామ్యం చేశాం. ప్రభుత్వోద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే ఉన్నారు.

➤ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ మీకు చేతకాక చేతులెత్తేస్తే... మేం విజయవంతంగా నిర్వహించాం. అది వాస్తవం కాదా...? గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 అపాయింట్‌మెంట్ ఆర్డర్లను ఇచ్చాం. ఇది వాస్తవం కాదా...? త్వరలోనే గ్రూప్ 3 అపాయింట్ ఆర్డర్లను కూడా ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అది నిరుద్యోగుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నా కమిట్ మెంట్.

➤➤ నిరుద్యోగ సోదరులకు విన్నపం....

➤ నేను శాసనమండలిలో అన్న మాటలను కొందరు కావాలనే పనిగట్టుకుని వక్రీకరిస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం మిమ్మల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ... నేను ఆ మాట అన్నది మిమ్మల్ని తక్కువ చేయడానికి కాదు. తెలంగాణ భవిష్యత్తు మీరే. ప్రభుత్వోద్యోగాల భర్తీని మేం మొక్కుబడిగా తీసుకోలేదు. ఒక బాధ్యతగా తీసుకున్నాం. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు... మాట నిలబెట్టుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగాలను చిత్తశుద్ధితో భర్తీ చేస్తున్నాం.

➤ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది నిరుద్యోగులున్నారు. ఓవైపు ప్రభుత్వోద్యోగాలను భర్తీ చేస్తూనే... మరోవైపు పరిశ్రమల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించి ప్రైవేట్ రంగంలోనూ తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

➤ 'జాబ్ క్యాలెండర్' విషయంలో మా ప్రభుత్వం క్లియర్ కట్ గా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేదు. ఈ విషయంలో శాస్త్రీయబద్ధంగా ముందుకు వెళ్లాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం.

➤ నేను ఒక్కటే చెబుతున్నా.... మా ప్రభుత్వ చేతల్లో నిబద్ధత ఉంది. మీ పట్ల మాకు బాధ్యత ఉంది. మీ కష్టం విలువ మాకు తెలుసు. రాజకీయ నిరుద్యోగుల మాటలు నమ్మి మోసపోకండి. వారి ఊబిలో చిక్కి... వారి రాజకీయ క్రీనీడలో భాగస్వామ్యం కాకండి. మీ భవిష్యత్తుకు మాది భరోసా. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది.

## అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు

**భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

తిరువనంతపురం :

కాంగ్రెస్ విధానాలను విమర్శిస్తూ బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కొంతకాలంగా విమర్శలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తాజాగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడని కొనియాడారు. అయితే నెహ్రూపై తన అభిమానం గుడ్డిది కాదని అన్నారు. నెహ్రూ పొరపాట్లు చేసి ఉండొచ్చని, అయితే దేశంలోని అన్ని సమస్యలకూ ఆయనే కారణమంటూ నిందించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నెహ్రూ వారసత్వంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇంటర్నేషన్ బుక్ ఫెస్టివల్‌లో లో శశిథరూర్ మాట్లాడారు. 'నేను నెహ్రూ అభిమానిని. అయితే ఆయన నమ్మకాలు, విధానాలన్నింటికీ గుడ్డిగా తలాడిరచను. ఆయన ఆలోచనా దృక్పథం ప్రశంసనీయమైంది. ఆయన తీసుకున్న అనేక చర్యలు ప్రశంసలకు అర్హమైనవి. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఆయన దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు (మోదీ ప్రభుత్వం) ప్రజాస్వామి వ్యతిరేకులని కాదు. అయితే నిశ్చయంగా వారు నెహ్రూ వ్యతిరేకులు. ఇండియా`చైనా మధ్య 1962లో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని కేసుల్లో మోదీ ప్రభుత్వం విమర్శలకు ఆధారాలుండవచ్చని, ఆ యుద్ధంలో చైనాపై ఓటమికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు కారణం కావచ్చని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం

ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇల్లెందును అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, జిల్లా అధికారులు, స్థానిక అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన ప్రాంతంలో జాతీయ కబడ్డీ పోటీలు గర్వకారణం

కొత్తగూడెం జిల్లాలో నిర్వహిస్తున్న 69వ SGF అండర్–17 బాలుర జాతీయ కబడ్డీ పోటీలలో భాగంగా శుక్రవారం మూడో రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు హోరాహోరీగా తలపడగా, క్రీడలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడో రోజు క్రీడల్లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జాతీయ కబడ్డీ పోటీలను వీక్షించేందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో మంత్రికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్తో కలిసి కబడ్డీ పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, "కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడం క్రీడాకారుల జీవితంలో కీలకమైన మలుపు. గెలుపు, ఓటమి రెండింటినీ సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి" అని సూచించారు.అలాగే, "మారుమూల గిరిజన ప్రాంతమైన ఈ ప్రాంతంలో ఈ నెల 7వ తేదీన రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా ప్రారంభించడం గర్వకారణం. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాల నుంచి 384 మంది క్రీడాకారులు, 74 మంది కోచ్‌లు, జడ్జిలు పాల్గొనడం ఈ పోటీల ప్రాధాన్యతను చాటుతోంది" అని మంత్రి తెలిపారు. ఈ పోటీలను ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా యంత్రాంగాన్ని, క్రీడా శాఖ అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "పినపాక నియోజకవర్గంలోని ఏడూళ్ల బయ్యారం వంటి మారుమూల గిరిజన ప్రాంతంలో జాతీయస్థాయి క్రీడా పోటీల నిర్వహణ ఒక చారిత్రక ఘట్టం. ఈ పోటీల ద్వారా గ్రామీణ, గిరిజన యువతలో క్రీడలపై ఆసక్తి పెరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం వల్లే ఇలాంటి జాతీయస్థాయి పోటీలు మన ప్రాంతానికి వచ్చాయి" అని తెలిపారు. అలాగే, "ఈ కబడ్డీ పోటీలు స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలిచి, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే క్రీడాకారులు ఈ ప్రాంతం నుంచి ఎదుగుతారని ఆశిస్తున్నాను" అని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ,"జాతీయస్థాయి క్రీడా పోటీలను మారుమూల గిరిజన ప్రాంతంలో ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా, అన్ని శాఖల సమన్వయంతో సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహిస్తున్నాం. క్రీడాకారుల భద్రత, వసతి, భోజనం, వైద్య సదుపాయాలు సహా అవసరమైన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి , సర్పంచ్ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా సమయంలో కష్టపడి అన్నం పెట్టారు

**'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలో చెప్పా**

**రాయవరంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ**

**గతంలో జగన్ బొమ్మలు ముద్రించడంపై ఆగ్రహం**

**రాజముద్రతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు చంద్రబాబు వెల్లడి**






**కాకినాడ, జనవరి 9(నినాదం):** కరోనా సమయంలోనూ రైతులు పనిచేసి అందరికీ అన్నం పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు.. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతుల భూమి పత్రాలపై జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కాలేదన్నారు. గత ప్రభుత్వ నేతలవి ప్రమాదకరమైన ఆలోచనలని.. 'మీ భూమి - మీ హక్కు' అని ఎన్నికల ప్రచారంలోనే తాము చెప్పినట్లు గుర్తు చేశారు. రాజముద్ర వేసి పాస్‌బుక్‌లు ఇస్తామని హామీ ఇచ్చామని, దాన్ని ఇప్పుడు నెరవేర్చామని తెలిపారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రైతులకు ఈనెల 11 వరకు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. ఒక్క రూపాయి అవినీతి లేకుండా చూడాలని అధికారులకు చెప్పా. ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, మిగతా సిబ్బంది మనసుపెట్టి పనిచేయాలి. వచ్చే నెలలో మళ్లీ సర్వే చేసి పాస్‌బుక్‌లు ఇస్తాం అన్నారు. ఒక్కసారి ప్రింట్ అయ్యాయంటే ఇక జీరో మిస్టేక్స్ ఉండాలి. భూమికి సంబంధించి 29 అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి. అన్నింటినీ పరిష్కరిస్తున్నాం. 22-ఏ భూములపై వచ్చిన సమస్యలన్నీ తొలగిస్తున్నాం. రైతుల భూరికార్డులన్నీ బ్లాక్‌చైన్‌లో భద్రంగా ఉంటాయి. ఎవరైనా భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటాం. చిన్న చిన్న భూతగాదాలు పెట్టుకోవద్దని ప్రజలందరినీ కోరుతున్నా. కుటుంబసభ్యులు, బంధువులతో వివాదాలు వద్దు. గొడవలు పడి కోర్టులకు వెళ్తే జీవితమంతా ఖర్చయిపోతుంద సీఎం చంద్రబాబు తెలిపారు. అయితే పాసు పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. ఈ వ్యవహారానికి సంబంధించి అధికారులపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలు తీసుకున్న రైతులంతా సభకు రాకపోవటంపై కలెక్టర్, రెవెన్యూశాఖ అధికారులపై సీఎం మండిపడ్డారు. ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పారదర్శకత ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మీ భూమి మీద హక్కు' ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'మీ భూమి - మీ హక్కు'... చేసి చూపించామన్నారు. రైతులకు ఎప్పుడూ అన్యాయం జరగకూడదని అన్నారు.

కరోనా సమయంలోనూ పనిచేసి రైతులు అందరికీ అన్నం పెట్టారని గుర్తుచేశారు. ఏపీలో 6,680 ఎకరాల్లో రీ సర్వే చేశామని.. 22.30 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధం చేశామని చెప్పారు. గతంలో పట్టాదారు పాసు పుస్తకాలకు జగన్ ఫొటో పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కూటమి అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని తెలిపారు. ఈ పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని తెలిపారు. ఎవరైనా ట్యాంపరింగ్ చేస్తే గుర్తించి శిక్షించే పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015, CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఎఎన్/రుణ మొత్తం/ బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీస్ తేది & బకాయి మొత్తం |
| --- | --- | --- | --- |
| 1 | 1. శ్రీ కిషోర్ కుమార్ జె, 8-2-153, మేధర్ వీధి, రాయదుర్గం-515865, అర్బన్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 515865. 2. శ్రీమతి అనురాధ పెట్నికోట, 8-2-153, మేధర్ వీధి, రాయదుర్గం-515865, అర్బన్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, భారతదేశం- 515865. LAN No. KA/BLR/BLRY/A000000098 రూ.23,80,000/- (ఇరవై మూడు లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే). | 05/01/2026 | 07-Jan-2026 & Rs. 22,81,732/- |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, రాయదుర్గం పట్టణంలోని మేధర్ వీధిలో, రాయదుర్గం మునిసిపాలిటీ పరిధిలో ఉన్న, డోర్ నెం. 8-2-153, అసెస్‌మెంట్ నెం. 1006007931, సర్వే నెం. 263 గల నివాస ఆస్తి యావత్తు. కొలతలు తూర్పు నుండి పడమర: 10 1/2 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 51 అడుగులు, దీనిలో నిర్మించిన విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్. తూర్పు నుండి పడమర: 10 1/2 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 51 అడుగులు, మొదటి అంతస్తు. తూర్పు నుండి పడమర: 10 1/2 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం: 51 అడుగులు, మరియు ఈ క్రింది సరిహద్దులతో: తూర్పు: మేధరు నరసింగప్ప ఇల్లు, పడమర: జె. మారుతి ప్రసాద్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేదీ: 10/01/2026, ప్రదేశం: అనంతపురం
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

# రాయచోటి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**మంత్రి నారా లోకేశ్‌తో మండిపల్లి భేటీ**

**అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ**



**అమరావతి, జనవరి 9(నినాదం):** రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని విద్య, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. రానున్న మూడేళ్లలో రాయచోటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇద్దరు మంత్రులు విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా విద్య, ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో రాయచోటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి లోకేష్ తెలిపారు. రాయచోటిలో విద్యా సంస్థలు, ఐటీ కాలేజీలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల స్థాపనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖల నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. రాయచోటిని భవిష్యత్తులో విద్య, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# అలాస్కా టూర్‌కు వెళ్లిన విద్యార్థి అదృశ్యం

**దర్యాప్తు చేపట్టిన అమెరికా పోలీసులు**

**గుంటూరు, జనవరి 9(నినాదం):** గుంటూరుకు చెందిన హరి కృష్ణారెడ్డి కరసాని అమెరికాలోని అలాస్కా రాష్ట్రంలో అదృశ్యమవడం కలకలం రేపుతోంది. ప్రకృతి అందాలను ఆస్వాదించాలని వెళ్లిన తెలుగు విద్యార్థి కనిపించకుండా పోవడంతో కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జిల్లా అద్దంకికి చెందిన హరి కృష్ణారెడ్డి హ్యూస్టన్‌లో ఉంటున్నారు. క్రిస్మస్ సెలవులు రావడంతో అలాస్కాకు వెళ్లాలని అనుకున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 22న ఒంటరిగానే హరి అలాస్కా పర్యటనకు బయలుదేరి వెళ్లారు. డెనాలి సమీపంలోని ఓ హోటల్‌లో బస చేశారు. తాను అలాస్కా పర్యటనకు వెళుతున్నానని.. జనవరి 3 లేదా 4న తిరిగి వస్తానని తన రూమ్మేట్స్‌కు చెప్పారు. ఒంటరిగా అలాస్కా వెళ్లిన తెలుగు విద్యార్థి.. డిసెంబర్ 30న తన స్నేహితులతో చివరిసారిగా మాట్లాడారు. డిసెంబర్ 31 నుంచి అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ అయినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 31నే హరి హోటల్ నుంచి చెక్ అవుట్ అయినట్లు సమాచారం. హరికి డ్రైవింగ్ రాకపోవడంతో ఎక్కడి వెళ్లినా క్యాబ్ సర్వీస్‌ను ఉపయోగిస్తుంటారు. లేదా స్థానిక రవాణాపైనే ఆధారపడాల్సి వచ్చేది. ఈ క్రమంలో డిసెంబర్ 31న హోటల్ నుంచి బయటకు వచ్చిన హరి.. క్యాబ్ సర్వీస్ వాడినట్లు తెలుస్తోంది. దీంతో హరి ఆ క్యాబ్‌లో ఎక్కడికి వెళ్లారు?.. క్యాబ్ డ్రైవర్ ఎవరు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ కేసులో హరి క్రెడిట్ కార్డ్ లావాదేవీలు కూడా కీలకంగా మారాయి. వారం రోజులుగా హరి కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. హరి గురించి ఎలాంటి సమాచారం లేకపోవడం, ఫోన్ కలవకపోవడంతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివిటీ ఆగిపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. అమెరికాలోని స్థానిక పోలీసులు, తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు.. హరి కోసం గాలిస్తున్నారు. 'ఒకవైపు తీవ్రమైన మంచు తుఫాన్, మరోవైపు మైనస్ 40 డిగ్రీల చలి.. ఈ పరిస్థితుల్లో హరి క్షేమంగా తిరిగి రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాం' అని ఆయన స్నేహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక.. అలాస్కాలో ఉష్ణోగ్రతలు మైనస్ 40 డిగ్రీల ఫారెన్‌హీట్‌కు పడిపోయాయి. ఇలాంటి వాతావరణంలో కొన్ని నిమిషాల పాటు బయట ఉన్నా శరీరం గడ్డకట్టడం, హైపోథెర్మియా వంటి ప్రాణాంతక స్థితికి వెళ్లే ప్రమాదం ఉంటుంది. అంతేకాకుండా అలాంటి ప్రదేశంలో సరైన నెట్‌వర్క్ ఉండదు. ఇటువంటి పరిస్థితుల్లో ఒంటరిగా ప్రయాణిస్తే సెల్‌ఫోన్ సిగ్నల్స్ లేక ఇతరుల సహాయం కోరడం కూడా కష్టతరంగా మారే అవకాశం ఉంటుంది. హరి అదృశ్య ఘటన విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు ఒక హెచ్చరికగా మారింది.

# పెళ్లి చేసుకోమన్నందుకు ప్రాణం తీశాడు..



**స్టేట్ లెవల్ క్రికెటర్ ఘాతుకం!**

**చిత్తూరు, జనవరి 9(నినాదం):** ప్రేమించి పెళ్లి చేసుకోమన్న పాపానికి ఒక వికలాంగురాలిని అత్యంత కిరాతకంగా హతమార్చిన ఘటన చిత్తూరులో కలకలం రేపింది. స్టేట్ లెవల్ క్రికెటర్‌గా, బ్యాంకు ఉద్యోగిగా సమాజంలో గౌరవం ఉన్న వ్యక్తి, తన ఎదుగుదలకు అడ్డుగా ఉందన్న నెపంతో ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాడు. ఈ సంచలన హత్య కేసును చిత్తూరు 2-టౌన్ పోలీసులు ఛేదించి, నిందితుడిని శుక్రవారం కటకటాల్లోకి నెట్టారు.

**అసలేం జరిగిందంటే?**

చిత్తూరు పట్టణానికి చెందిన సి. కవిత అనే మహిళ గత ఏడాది డిసెంబర్ 31న ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయింది. దీనిపై జనవరి 2న వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు మురళి పోలీసులకు సమాచారం అందించారు. కవిత అదృశ్యం కావడానికి ముందు తన సోదరుడికి.. "నేను గణేష్‌ను కలవడానికి వెళ్తున్నాను, నాకేమైనా జరిగితే అతడిని వదిలిపెట్టవద్దు" అని వాయిస్ మెసేజ్ పంపడం కేసులో కీలక మలుపుగా మారింది. ఆమె సోదరుడు కిరణ్ ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

**నది బ్రిడ్జి కింద మృతదేహం గుర్తింపు**

పోలీసు బృందాలు సీసీ కెమెరాలు, టెక్నికల్ డేటా ఆధారంగా ముత్తుకూరు, రాఘవ థియేటర్ పరిసరాల్లో విస్తృతంగా గాలించాయి. ఈ క్రమంలో ఈనెల 7వ తేదీన బహుదా నది బ్రిడ్జి కింద కుళ్ళిన స్థితిలో ఉన్న మహిళ మృతదేహాన్ని గుర్తించారు. అది కవితదేనని నిర్ధారించుకున్న పోలీసులు, మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు వేగవంతం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం కట్టమంచి వై జంక్షన్ వద్ద తలదాచుకున్న నిందితుడు గణేష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**హత్యకు దారితీసిన కారణాలు..**

పోలీసు విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. ఎస్.ఆర్ పురం మండలం బసిరెడ్డిపల్లికి చెందిన గణేష్ (26) స్టేట్ లెవల్ క్రికెటర్. 2021లో ఐపీఎల్ రాజస్థాన్ రాజ్ వాడ్స్ జట్టులో, 2023లో భారత వికలాంగుల క్రికెట్ జట్టు తరఫున నేపాల్‌తో ఆడిన ప్రతిభావంతుడు. ఇటీవలే ఎస్‌బీఐలో అసిస్టెంట్ మేనేజర్‌గా ఉద్యోగం సాధించాడు.

**హోదా అడ్డంకి**

కవిత తనను పెళ్లి చేసుకోమని పదే పదే కోరడం, ఉద్యోగం వచ్చాక ఆ ఒత్తిడి మరింత పెరగడంతో గణేష్ తట్టుకోలేకపోయాడు. తన కొత్త హోదాకు తగ్గ సంబంధం చేసుకోవాలనే దురాలోచనతో ఆమెను వదిలించుకోవాలని పథకం వేశాడు.

**పథకం ప్రకారం హత్య**

డిసెంబర్ 31న ఫోన్‌ను ఆఫీసులోనే వదిలేసి, కవితను నమ్మించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ పెళ్లి విషయమై జరిగిన గొడవలో ఆమెపై దాడి చేసి చంపేశాడు. ఆధారాలు దొరక్కుండా మృతదేహాన్ని నదిలో పడేసి, ఆమె ఫోన్‌ను వెళ్తున్న లారీలో వేసి బురిడీ కొట్టించే ప్రయత్నం చేశాడు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# టీటీడీ పాలకమండలికి జంగా కృష్ణమూర్తి రాజీనామా

**రాజీనామాను సిఎం చంద్రబాబుకు చేరవేత**



**అమరావతి, జనవరి 9(నినాదం):** తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ పాలకమండలి సభ్యత్వానికి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం తన రాజీనామా లేఖను సీఎం చంద్రబాబు నాయుడుకి పంపారు. తన రాజీనామాను వెంటనే ఆమోదించాలంటూ ఆ లేఖలో సీఎం చంద్రబాబుకు జంగా కృష్ణమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ పదవికి రాజీనామా చేయడానికి గల కారణాలను ఆ లేఖలో జంగా వివరించినట్లు తెలుస్తోంది. తంలో తనకు కేటాయించిన బాలాజీనగర్‌లో ప్లాట్ నెంబర్ 2 నేటికీ ఖాళీగానే ఉందని.. దీనిని తనకు కేటాయించాలంటూ ప్రభుత్వాన్ని కోరారని సమాచారం. దీనిని టీటీడీ బోర్డుకు ప్రభుత్వం పంపడంతో.. ఆమోదముద్ర పడినట్లు తెలుస్తోంది. అయితే గురువారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ భూ కేటాయింపును రద్దు చేసినట్లు సమాచారం. దాంతో ఆయన టీటీడీ సభ్యత్వ పదవికి రాజీనామా చేశారనే ప్రచారం సాగుతోంది. 2024 ఎన్నికలకు కొన్ని రోజుల ముందు వైసీపీకి జంగా కృష్ణమూర్తి రాజీనామా చేశారు. అనంతరం ఆయన టీడీపీలో చేరారు. ఈ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దాంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం నామినేటెడ్ పోస్టుల భర్తీకి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. దాంతో టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడుని నియమించి.. పాలక మండలి సభ్యులుగా పలువురుని నియమించారు. ఆ జాబితాలో జంగా కృష్ణమూర్తికి స్థానం కల్పించారు. ఇక టీడీపీలో చేరక ముందు జంగా కృష్ణమూర్తి వైసీపీలో ఉన్నారు. పల్నాడులోని గురజాలకు చెందిన ఆయనకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఎమ్మెల్సీ పదవి కేటాయించారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈయనకు టీటీడీ చైర్మన్ పదవి కేటాయిస్తారంటూ ఒక ప్రచారం సాగింది. టీటీడీ చైర్మన్ పదవికి వైవీ సుబ్బారెడ్డి రాజీనామా చేసిన తర్వాత ఈ పదవి జంకాను వరిస్తుందని.. చర్చ జరిగింది. కాని ఆ పదవిని భూమన కరుణాకర్ రెడ్డికి వైఎస్ జగన్ కేటాయించిన విషయం విదితమే. దీంతో ఆయన టిడిపిలో చేరారు.

# ఉపాధి కుట్రలపై 18నుంచి చైతన్య కార్యక్రమం

**ఇంటింటికి తిరిగి ప్రచారం చేపడతాం**

**ప్రజల భూములను 99 పైసలకే ఎలా ఇస్తారు**

**మంత్రి లోకేశ్ తీరుపై మండిపడ్డ సిపిఎం నేత శ్రీనివాసరావు**



**విజయవాడ, జనవరి 9(నినాదం):** ఉపాధిహామీపై కుట్రలను వివరిస్తూ...సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి ఇంటింటికి తిరిగి చైతన్య ప్రచారం చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రకటించారు. శుక్రవారం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ . ఉపాధి హామీ చట్టం విషయంలో 100 రోజులను 150 రోజులు చేసినట్లుగా ప్రత్యేకంగా చెబుతున్నారు. కానీ దీనికోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురానక్కరలేదన్నారు. పాత చట్టాన్నే 150 చేస్తే సరిపోద్ది కదా అన్నారు. వామపక్షాలు కూలీలతో కలిసి ఉపాధి హామీ చట్టం విషయంలో 200 రోజులు చేయాలని, రూ.600 కనీసం వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. అయితే ఈరోజు ఆచరణలో కనీసం 50 రోజులు కూడా లేవన్నారు. కనీస వేతనాన్ని నిర్ణయిస్తే రూ.250 కూడా రావడం లేదన్నారు. దాన్ని అభివృద్ధి చేయాల్సిందిపోయి మొత్తాన్నీ నాశనం చేసి చట్టాన్నే మార్చేసి పథకాన్ని ఎత్తేసే కుట్ర జరుగుతుందని ధ్వజమెత్తారు. దీనిని వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జనవరి 18 నుండి 31వ తేదీ వరకు ర్యాలీల ద్వారా ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించారు. ప్రతీ ఇంటికి తిరిగి కరపత్రం ఇచ్చి వారికి వాస్తవాలను చెప్పి సంతకాలను సేకరించి అధికారులకు కూడా మహజర్లను ఇస్తామన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే, పాత చట్టాన్ని పునరుద్ధరించకపోతే ఒక జాతీయ స్థాయి ఉద్యమాన్ని చేపట్టేందుకు వామపక్ష పార్టీలన్నీ సన్నద్ధమవుతున్నాయని ఉద్ఘాటించారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులు, చేతి వృత్తిదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అత్యధిక పేద ప్రజానీకం ఈ వాస్తవాలను గుర్తించి సిపిఎం చేపట్టనున్న ఇంటింటికి ప్రచారాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కూలీ సంఘాలు, ఉపాధి సంఘాలు కలిసి గ్రామగ్రామాల్లో సమావేశాలు పెట్టి వారందరినీ చైతన్యవంతం చేయాలని కోరారు. 14వ తేదీ భోగి పండుగ రోజున ఉపాధి హామీ చట్టాన్ని నాశనం చేస్తున్న కొత్త చట్టాన్ని కూడా భోగి మంటల్లో దగ్ధం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున బలవంతంపు భూసేకరణ జరుగుతుందన్నారు. ఈ భూసేకరణను సమర్థించుకోవడానికి 99 పైసలకిచ్చేస్తాం మీకేంటి ఇబ్బంది అని లోకేశ్ చెబుతున్నారని అన్నారు. గతంలో ఓసారి లోకేష్ మాట్లాడుతూ ఉచితంగా ఎవ్వరికీ భూములను ఇవ్వలేదని, ఎవరెవరికి ఎన్ని కోట్ల రూపాయలలో భూములిచ్చారో లెక్కలతో సహా చెప్పారని గుర్తు చేశారు. ఉచితంగా ఎవ్వరికీ భూమిని ఇవ్వడం లేదనీ, మార్కెట్ రేటుకే ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు వారు 99 పైసలుకే భూమిని ఇచ్చేస్తాం అని చెప్పడం బరితెగింపేనన్నారు. దున్నుకొని పంటలను పండించే వ్యవసాయ భూములను రైతుల నుండి బలవంతంగా లాక్కొని కార్పొరేట్లకు 99 పైసలకిస్తారా అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సహకరించాల్సిందిపోయి పక్కనే ఆర్సెల్ మిట్టల్ ను పెట్టారని, అటు గంగవరం పోర్టును అదానీకి ఇచ్చేశారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు లేదు వారికి మైన్లు లేవు అని అన్నారు. ఇప్పుడు కొత్తగా విశాఖపట్నం రీజనల్ డెవలప్‌మెంట్ అంటూ నీతి ఆయోగ్ కూడా ఓ పెద్ద రిపోర్టు తయారుచేసిందన్నారు. దాన్ని పట్టుకొని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు చెందిన 2500 ఎకరాలను నక్కపల్లిలో పరిశ్రమలు పెట్టడానికి ప్రయివేటు పార్టీలకు మళ్ళించండి అని ఆ రిపోర్టులో స్పష్టంగా ఉందని తెలిపారు. కార్మికులను రాష్ట్ర ప్రజలను మోసం చేయవద్దు అని వి.శ్రీనివాసరావు హెచ్చరించారు.

భూములను ఇష్టానుసారం ఇస్తామని మంత్రి లోకేష్ చెబితే దాన్ని అడ్డగించినందుకు పార్టీ వ్యక్తి అప్పలరాజును తీసుకెళ్లి డిటైన్ చేశారని దుమ్మెత్తిపోశారు. ఈరకంగా ఎంతమందిని నిర్బంధించి ఎన్ని అక్రమ కేసులు పెట్టి ఎంతమందిని బెదిరించి భూములను లాక్కుంటారు అని వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. వైఎస్.జగన్ ఉన్నప్పుడు తాము ప్రతిఘటిస్తే మీకు బాగుంది.. పక్కనే వచ్చి కూర్చొని బలపరిచారు.. ధర్నాల్లో కూడా కూర్చున్నారు.. ఆ రోజు తప్పు కాదు.. ఈరోజు తప్పయిందా అని వి.శ్రీనివాసరావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్.. బాటిల్‌పై రూ.10 పెంపు..?



**అమరావతి, జనవరి 9(నినాదం):** సంక్రాంతి పండగవేళ మందుబాబులకు ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. బార్లపై విధిస్తున్న 10 శాతం అడిషనల్ రిటైల్ ఎక్సైజ్ టాక్స్‌ను రద్దు చేయడంతో పాటు దాని వల్ల వచ్చే నష్టాన్ని పూడ్చుకునే ప్రయత్నం చేస్తోందని తెలుస్తోంది. ఈ మేరకు మద్యం బాటిల్ ధరపై రూ.10 పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. మద్యం ధర పెంపుతో ప్రభుత్వానికి రూ.1391 కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిసింది. అంతేకాదు పెరిగిన ధరలను త్వరలోనే అమలు చేయబోతోందని పలువురు అధికారులు చెబుతున్నారు. అయితే క్వార్టర్ ధర రూ. 99తో ఉన్న బ్రాండ్లతో పాటు బీర్లపైనా ఈ ధరల పెంపు వర్తించని విధానంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామంకంటే ముందే మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 5 కిలో మీటర్ల దూరంలో త్రీ, ఫోర్, ఫైవ్ స్టార్ హోటళ్లో మైక్రో బ్రూవరీల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. దీని వల్ల పర్యాటక రంగం, హాస్పిటాలిటీ పరిశ్రమ అభివృద్ధి చెందే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# చరిత్ర మిమ్మల్ని క్షమించదు

**గడికోట శ్రీకాంత్‌రెడ్డి**



**అమరావతి, జనవరి 9(నినాదం):** రాయలసీమ లిఫ్ట్ స్కీమ్‌పై తెలంగాణా సీఎం వ్యాఖ్యలతో చంద్రబాబు బాగోతం బయటపడ్డా.. ప్రభుత్వం ఎదురుదాడి చేయడంపై వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుతో రాయలసీమ వాసుల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్న ఆయన.. అసలు రాయలసీమ లిఫ్ట్ స్కీమ్ అవసరమే లేదన్న మంత్రుల వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. మరో వైపు మచ్చుమర్రి, రాయలసీమ లిఫ్ట్ ఒకటే అంటూ ప్రభుత్వ అనుకూల మీడియాలో అవగాహన లేకుండా మిడిమిడి జ్ఞానంతో అబద్దపు వార్తలు రాయడాన్ని తప్పు పట్టారు. రాయలసీమ లిఫ్ట్ స్కీం ద్వారా వైఎస్ జగన్‌కి మైలేజ్ వస్తుందన్న అక్కసుతోనే తప్పుదోవ పట్టిస్తున్నారని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు విభజిత రాష్ట్రానికి అత్యధిక కాలం సీఎంగా ఉన్న చంద్రబాబు రాయలసీమ చేసిన మేలు శూన్యమని తేల్చి చెప్పారు. అన్ని ప్రాంతాలు బాగుండాలన్నదే వైఎస్ జగన్ తపన అని.. తెలంగాణా వినియోగించుకున్నట్టే.. కృష్ణా జలాలతో సీమను స్టెబిలైజ్ చేసేందుకే రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ చేపట్టారని స్పష్టం చేశారు. అయితే కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం దాన్ని రద్దు చేయడం తీరని ద్రోహమని ఆక్షేపించారు. తన కాంట్రాక్టుల కోసం పోలవరం ప్రాజెక్టునే నిర్వీర్యం చేసిన ఘనత చంద్రబాబుదేనని తేల్చి చెప్పారు. తక్షణమే రాయలసీమ లిఫ్ట్‌ను ప్రభుత్వం పూర్తి చేయాలని, లేని పక్షంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి చేస్తుందని.. కానీ అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని, అలా చేస్తే చరిత్ర మిమ్మల్ని క్షమించదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..

**తప్పును సరిదిద్దుకోని చంద్రబాబు..**

కానీ సీఎం చంద్రబాబుతో సహా కూటమి నేతలు తాము చేసిన తప్పును సరిదిద్దుకోవాలన్న ఆలోచన చేయడం కానీ, కనీసం దాన్ని పరిశీలించే యోచన కూడా చేయకుండా ఎదురుదాడికి దిగడం అత్యంత దుర్మార్గం. చంద్రబాబు తన కేబినెట్ సహచరులతో రెండు రోజులగా అసలు రాయలసీమ లిఫ్ట్ స్కీం అవసరం ఏముంది అనేలా హేళన చేయడంతో పాటు అడ్డగోలుగా విమర్శలు చేయడం బాధ్యతారాహిత్యం. ఆ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నా.. అక్కడి ప్రజలకు జరుగుతున్న నష్టంపై కనీసం ఆలోచన చేయకుండా తిరిగి ఎదురుదాడి చేయడం, వారి అనుకూల పత్రికల్లో అసలు ఈ ప్రాజెక్టే అవసరం లేదన్నట్టు వార్తలు రాయించిన తీరు అత్యంత దుర్మార్గం. ఈ తరహా వార్తలు రాసే వారు ముందు పూర్తిగా అవగాహన కలిగించుకుని.. జరుగుతున్న నష్టాన్ని తెలియజేయాలే తప్ప మిడిమిడి జ్ఞానంతో ఆ ప్రాంతానికి జరుగుతున్న నష్టాన్ని కనీసం అంచనా వేయడం లేదు. కేవలం వైయస్సార్సీపీ, వైయస్.జగన్ కి మైలేజ్ వస్తుందన్న ఒకే ఒక్క కారణంతో తప్పుదోవ పట్టిస్తూ అసత్యాలు ప్రచురించడం శ్రేయస్కరం కాదు.

**మచ్చుమర్రి సహా ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ చలువే..**

మల్లెలలో హంద్రీనీవాకు ప్రాజెక్టు 834 అడుగుల నీటిమట్టం వద్ద నుంచి లిఫ్ట్ చేయాలన్న నిర్ణయం తీసుకున్న తర్వాత.. కింద స్థాయిలో నీళ్లు తోడేస్తున్న నేపథ్యంలో.. 834 అడుగులకి చేరడం కష్టం అవుతుంది కాబట్టి.. దివంగత నేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డే కేసీ కెనాల్‌కు, హంద్రీనీవాకు వేసవిలోనే, తాగునీరు ఇచ్చేందుకు మచ్చుమర్రికి జీవో ఇచ్చారు. మచ్చుమర్రి పనులు ప్రారంభమైన తర్వాత అందులో నాలుగు పంపులుకే సీ కెనాల్‌కు, మిగిలిన పంపులు హంద్రీ నీవా ద్వారా జీడిపల్లి, గొల్లపల్లి రిజర్వాయర్‌కు వెళ్లేలా ఏర్పాటు చేశారు. అవేవీ తెలుసుకోకుండానే మాట్లాడుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రికి క్యూసెక్కులుకు, టీఎంసీలకు తేడా తెలియదని గతంలో చెప్పాను. అదే విషయం మరోసారి స్పష్టమవుతుంది. 790 అడుగుల్లో ముచ్చుమర్రి ప్రాజెక్టు 0.31 టీఎంసీ సామర్థ్యం అంటే దాదాపు 3వేల క్యూసెక్కులు మాత్రమే లిఫ్ట్ చేస్తుంది. దాన్ని 3 టీఎంసీలు అని మీరు అనుకుంటున్నారు. ఆ విధంగా ప్రచురించారు. దాదాపు 33 వేల క్యూసెక్కులు వస్తే తప్ప... 3 టీఎంసీలు నీళ్లు తీసుకోవడం సాధ్యం కాదు, అది కూడా తెలుసుకోకుండా మీ ఇష్టానుసారం ముచ్చుమర్రి ప్రాజెక్టు, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం రెండూ సేమ్ అన్నట్టు వార్తలు రాశారు.

**సీమకు చంద్రబాబు చేసిన మేలు శూన్యం..**

చంద్రబాబుకి ఒక్కటే చెబుతున్నాం. ఈ రాష్ట్రంలో ఎవరికీ రానంతగా... అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా ఉంటే అవకాశం చంద్రబాబుకి వచ్చినా ఆయన ప్రజలకు ఉపయోగపడే ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయాలన్న ఆలోచన ఆయను రాలేదు. మల్లెల, హెచ్ ఎన్ ఎస్ ఎస్, పోతిరెడ్డుపాడు, ముచ్చుమర్రి, గండికోట, తెలుగుగంగ ముందుకు తీసుకెళ్లే యోచన, హంద్రీనీవా చేపట్టే ఆలోచన కానీ, చివరకు పోలవరాన్ని చేయాలన్న తలపు కూడా మీకు లేదు. ఉత్తరాంధ్రా సుజల స్రవంతి, గుండ్లకమ్మ ప్రాజెక్టులు, నెల్లూరుకు చెందిన సోమశిల, నెల్లూరు బ్యారేజీ ఈ ప్రాజెక్టులు వేటి మీద మీరు ఆలోచన చేయలేదు. ఉమ్మడి రాష్ట్రానికి,కొత్త రాష్ట్రానికి అత్యధిక కాలం సీఎంగా చేసానని చెప్పుకోవడానికి తప్ప... రాయలసీమకు, రాష్ట్రానికి మీరు చేసిందేమీ లేదు.

**అన్ని ప్రాంతాలు బాగుండాలన్న తపనతోనే..**

మా పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్.జగన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాలకు నష్టం జరగకూడదు అన్ని ప్రాంతాలు సమానమని చాలా స్పష్టంగా చెప్పారు. వాళ్లు 825 అడుగులులోపే 8 టీఎంసీలు ఒకేసారి తీసుకుంటున్నారు కాబట్టి... రాయలసీమలో కూడా వ్యవసాయానికి మేలు చేస్తూ.. స్టెబిలైజ్ చేయడానికి వాళ్లతో పాటు మనకూ సమాన అవకాశం ఉంటే భవిష్యత్తులో కలిసి నీటిని పంచుకునే అవకాశం ఉంటుందన్న ఆలోచనతోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టారు. మీరు మాత్రం ఆ ప్రాజెక్టును బలహీనపరుస్తూ రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసం? ఈ ప్రాజెక్టు కాన్సెప్ట్ ను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**ఎగువ రాష్ట్రాల వల్ల అన్యాయం జరగకూడదనే..**

శ్రీశైలం రిజర్వాయర్ ఫుల్ లెవల్ కి రావాలంటే ఎన్ని క్యూసెక్కులు నీళ్లు రావాలి, ప్రతి సంవత్సరం అలా నీళ్లు రాని పరిస్థితులలో ఎగువనున్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు నీటి వినియోగానికి ఎక్కువ అవకాశాలున్నాయి. శ్రీశైలం నుంచి ఎస్ ఎల్ బీ సీ, పాలమూరు రంగారెడ్డి, దిండి ప్రాజెక్టులు, కల్వకుర్తి ప్రాజెక్టులకు తెలంగాణా 820 అడుగులు లోపే నీటిని తీసుకునే వెసులుబాటు ఉంది. మరీ అన్యాయంగా 780 వరకు పవర్ జనరేషన్ కోసం 4 టీఎంసీలు రోజూ కిందకు వదిలేస్తున్నారు.

# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకులు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ధి చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడిరచడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ధ ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడిరచాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడిరచలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

సంపాదకీయం

# చర్చంతా రిజర్వేషన్ల పైనే!

**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ క్షేత్రం రణ రంగంగా మారింది. ఆదిలాబాద్‌లోని సంజయ్ నగర్ గల్లీల నుంచి చారిత్రక కోట ప్రాంతం వరకు ఇప్పుడు ఎక్కడ చూసినా 'రిజర్వేషన్ల' చిక్కుముడిపైనే ఉత్కంఠ సాగుతోంది. ఈ నెల 12న విడుదల కానున్న తుది ఓటర్ల జాబితా అభ్యర్థుల జాతకాలను తేల్చనుంది. ముఖ్యంగా గత ఎన్నికల రిజర్వేషన్లను పక్కన పెట్టి, ఈసారి 'రొటేషన్' విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుండటంతో సిట్టింగ్ కౌన్సిలర్ల వెన్నులో వణుకు మొదలైంది. ఏ వార్డు ఎవరికి కేటాయిసారో తెలియక, ప్రచారానికి వెళ్లాలో లేదో అర్థం కాక ఆశావహులు తలలు పట్టుకుంటున్నారు. ఇది కేవలం ఎన్నికల ప్రక్రియ మాత్రమే కాదు, క్షేత్రస్థాయి నాయకుల రాజకీయ మనుగడను నిర్ణయించే చావోరేవో తేల్చుకోవాల్సిన కీలక ఘట్టం.**

ఆశావహుల్లో మొదలైన వణుకు : పారదర్శకతకు పెద్దపీట మున్సిపల్ రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ రాజ్యాంగబద్ధమైన 73, 74వ సవరణలకు అనుగుణంగా అత్యంత పకడ్బందీగా జరగనుంది. సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ మరియు బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా అధికారులు కసరత్తు చేస్తున్నారు. వార్డుల వారీగా జనాభా దామాషా పద్ధతిని అనుసరిస్తూనే, 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించడం ద్వారా సామాజిక సమతుల్యతను కాపాడనున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం రొటేషన్ పద్ధతిని పాటిస్తే, గతంలో జనరల్ కేటగిరీలో ఉన్న స్థానాలు ఈసారి బీసీ లేదా మహిళా కోటాలోకి వెళ్లే అవకాశం ఉంది. ఈ సాంకేతిక మార్పులే రాజకీయ పార్టీల వ్యూహాలను తలకిందులు చేస్తున్నాయి, పాత రిజర్వేషన్లనే నమ్ముకున్న నేతలకు ఇప్పుడు దిక్కుతోచని స్థితి ఏర్పడింది.

ఎమ్మెల్యేలకు సీఎం అల్టిమేటం : అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని 'గాంధీభవన్' వేదికగా వ్యూహరచన చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈసారి అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకున్నారు; మున్సిపల్ గెలుపు బాధ్యతను నేరుగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు అప్పగించి వారి పనితీరుకు 'ర్యాంకులు' కేటాయించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని మున్సిపల్ వార్డుల్లో నిలబెట్టుకోలేకపోతే భవిష్యత్తులో టికెట్లు, పదవులపై ఆశలు వదులుకోవాల్సిందేనని సీఎం తేల్చిచెప్పారు. 'గల్లీ ప్రచారం కాదు.. ఇంటింటి ప్రచారం' అనే నినాదంతో ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ 'ర్యాంకింగ్ సిస్టమ్' ఎమ్మెల్యేల్లో కొత్త టెన్షన్‌ను నింపింది, గెలుపు కోసం వారు సర్వశక్తులు ఒడ్డాల్సిన పరిస్థితి నెలకొంది.

కేంద్రంపై కాంగ్రెస్ యుద్ధం: ఉపాధి హామీ చట్టం మార్పుపై పోరు మున్సిపల్ ఎన్నికల వేళ కేంద్రం తీసుకొచ్చిన వీబీజీ రామ్ జీ చట్టం (ఉపాధి హామీ మార్పులు) కాంగ్రెస్ పార్టీకి కొత్త ఆయుధంగా మారింది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉనికిని దెబ్బతీసేలా కేంద్రం వ్యవహరిస్తోందని, ఇది కూలీల పొట్ట కొట్టే చర్య అని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఈ అంశంపై ఫిబ్రవరి 2 నుంచి తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర విపక్షాలను ఎండగట్టాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక సమస్యలతో పాటు జాతీయ స్థాయి అంశాలను ప్రచారంలోకి తీసుకురావడం ద్వారా ఓటర్లను ఆకర్షించాలని భావిస్తోంది. బీఆర్‌ఎస్, బీజేపీలు చేసే అసత్య ఆరోపణలను సాక్ష్యాధారాలతో సహా తిప్పికొట్టేందుకు సోనియా, రాహుల్ గాంధీలను సైతం బహిరంగ సభలకు ఆహ్వానించడం రాజకీయ వేడిని పెంచుతోంది.

విపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలు : రసవత్తరంగా మారిన రాజకీయం మున్సిపల్ పోరులో ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీలు సైతం ఏమాత్రం తగ్గడం లేదు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతు రుణమాఫీ ప్రక్రియలో లోపాలు ఉన్నాయని ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నాయి. ఏపీ అక్రమ నీటి ప్రాజెక్టుల విషయంలో రేవంత్ సర్కారు మౌనాన్ని బీఆర్‌ఎస్ అగ్రనేతలు ఆయుధంగా మలుచుకుంటున్నారు. గత అసెంబ్లీ ఫలితాలను తిరగరాయాలని బీజేపీ కమలనాథులు తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగ తర్వాత రాజకీయ వాతావరణం పీక్ స్టేజ్‌కి చేరుకోనుంది. సామాజిక మాధ్యమాల వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలను అడ్డుకుంటూనే, ఓటర్ల నాడిని పట్టేందుకు ప్రధాన పార్టీలన్నీ సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. గెలుపు ఎవరిని వరిస్తుందో తెలియని ఉత్కంఠ ప్రతి వార్డులోనూ కనిపిస్తోంది.




పట్టణ అభివృద్ధికి దిక్సూచి మున్సిపల్ ఎన్నికలు కేవలం పదవుల పంపకం కాదు, ఇది పట్టణాల భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రక్రియ. రిజర్వేషన్ల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, చట్టబద్ధంగా అర్హులైన వారికి అవకాశం కల్పించినప్పుడే ప్రజాస్వామ్యానికి సార్థకత లభిస్తుంది. ఎమ్మెల్యేల ర్యాంకులు, పార్టీ పదవుల కంటే స్థానిక సమస్యల పరిష్కారమే పరమావధిగా అభ్యర్థులు పనిచేయాలి. అభివృద్ధి పథకాలు, సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి పేదలకు అందుతున్నాయా లేదా అనేదే ఎన్నికల అసలు ఎజెండా కావాలి. ఓటర్లు సైతం ప్రలోభాలకు లోనుకాకుండా, వార్డు అభివృద్ధిని కాంక్షించే నాయకులకే పట్టం కట్టాలి. తెలంగాణ రాజకీయాల్లో పెనుమార్పులకు సంకేతంగా నిలిచే ఈ పురపోరులో అంతిమంగా ప్రజాస్వామ్యమే గెలవాలి. ఎందుకంటే, ప్రజల తీర్పే శిరోధార్యం.

ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్
9640466464

# గాంధారి ఖిల్లా రహస్యం..

## నేటి నాయకపోడులకు ఉన్న చారిత్రక బంధం ఇదే

**(600 ఏళ్ల నాటి శాసనం ద్వారా ఆదిమ తెగ రాజవంశ మూలాలను తవ్విన చరిత్రకారుడు)**

తెలంగాణ చారిత్రక భూపటంలో మంచిర్యాల జిల్లాలోని గాంధారి ఖిల్లా ఒక అద్భుతమైన ఏకశిలా సౌధం మాత్రమే కాదు, అది ఒక ఆదిమ గిరిజన తెగ అస్తిత్వానికి సజీవ సాక్ష్యం. సుమారు ఎనిమిది వందల ఏళ్ల క్రితం ఒకే కొండ రాయిని మలిచి నిర్మించిన ఈ దుర్భేద్యమైన కోట అసలు నిర్మాతలు ఎవరు, దీని వెనుక ఉన్న చారిత్రక సత్యాలేమిటి అనే రహస్యాలను ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ సత్యనారాయణ ద్యావనపల్లి తన అన్వేషణ ద్వారా వెలుగులోకి తెచ్చారు. 1990లో పురావస్తు శాఖ గుర్తించిన ఒక శాసనాన్ని ఆయన లోతుగా అధ్యయనం చేసి పరిష్కరించడంతో, పద్మనాయక వంశానికి మరియు నేటి నాయకపోడు (నాయక) ఆదిమ గిరిజన తెగకు మధ్య ఉన్న విడదీయలేని అనుబంధం శాస్త్రీయంగా నిరూపితమైంది. పల్లాలు, గుట్టల మధ్య దాగి ఉన్న ఈ చారిత్రక సత్యం, మధ్యయుగ తెలంగాణ సామాజిక పరిణామాలకు ఒక కొత్త అర్థాన్ని ఇచ్చింది.

చరిత్ర గమనంలో క్రీస్తు శకం 1384 నుండి 1399 మధ్య కాలం అత్యంత కీలకమైనది. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతాన్ని పద్మనాయకులు పాలిస్తున్నారు. ఈ శాసనాన్ని వేయించిన శ్రీ పెద్దిరాజు అనంతరాజు, నాయక తెగకు చెందిన అత్యంత శక్తివంతమైన యోధుడు మరియు పాలకుడు. ఆయన కేవలం పాలకుడు మాత్రమే కాదు, గొప్ప దైవచింతన కలిగిన వ్యక్తి కూడా. కంచి వంటి దక్షిణ భారత క్షేత్రాల నుండి వచ్చిన వైష్ణవ సాధువుల ప్రభావంతో, ఆ కాలంలో పద్మనాయక రాజులు వైష్ణవ సంప్రదాయాన్ని స్వీకరించారు. దీనికి అనుగుణంగానే క్రీస్తు శకం 1403లో (స్వభాను సంవత్సరం) పెద్దిరాజు అనంతరాజు గాంధారి కొండపై రఘునాయకులైన శ్రీరామచంద్రుని ప్రీత్యర్థం హనుమంతుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంలోనే విగ్రహం ఇరువైపులా 'తిరుమణి నామాలు' అని పిలవబడే వైష్ణవ చిహ్నాలను చెక్కించారు. ఈ చారిత్రక ఆధారమే నేటి నాయకపోడులను 'తిరుమణి దారులు'గా గుర్తించడానికి పునాది వేసింది.

చరిత్ర గమనంలో అనేక రాజ్యాలు అంతరించిపోయినా, గాంధారి ఖిల్లా వైభవం, దానిని పాలించిన నాయక రాజుల వారసత్వం నేటికీ ఆదిమ గిరిజన తెగ అయిన నాయకపోడుల రూపంలో సజీవంగా ఉంది. ఒకప్పుడు కోటలను రక్షించి, రాజ్యాలను ఏలిన ఈ వీర జాతి, కాలక్రమేణా సామాజిక మార్పుల వల్ల అడవులకు పరిమితమై ఆదిమ గిరిజనులుగా గుర్తించబడినప్పటికీ, వారి మూలాలు మాత్రం గొప్ప రాజవంశానికి చెందినవేనని గాంధారి శాసనం నిరూపిస్తోంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఆరు వందల ఏళ్ల క్రితం శాసనం వేయించిన పెద్దిరాజు అనంతరాజు వారసులు ఇప్పటికీ ఆ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. వారి పేర్లలో 'పెద్ది' లేదా 'పెద్దులు' అనే గౌరవప్రదమైన పదం కొనసాగుతుండటం ఒక విశేషం. గాంధారి జాతరలో ప్రధాన పూజారిని 'పెద్దులు' అని పిలవడం, వారి పూర్వీకులైన పెద్దిరాజు పట్ల ఆ తెగకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

సాంస్కృతిక పరంగా చూస్తే, నాయకపోడులు నేటికీ ఆచరిస్తున్న 'రణం కుడుపు' అనే సంప్రదాయం వారి వీరత్వానికి చిహ్నం. పద్మనాయక రాజుల కాలంలో యుద్ధంలో మరణించిన వీరులను స్మరిస్తూ, వారి త్యాగానికి గుర్తుగా నిర్వహించే ఈ క్రతువు, కేవలం ఈ ఆదిమ తెగకు మాత్రమే పరిమితమైనది. ఇది వారిని ఇతర సామాజిక వర్గాల నుండి వేరు చేయడమే కాకుండా, వారిని నిజమైన పద్మనాయక వారసులుగా ధృవీకరిస్తోంది. పెద్దిరాజు భార్య పెద్దమ్మ కూడా ఈ ప్రాంత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని, కోటలోని ఆలయాలను పునరుద్ధరించిందని జానపద గాథలు చెబుతున్నాయి. దీనిని బట్టి 15వ శతాబ్దపు ఆరంభంలోనే ఈ ఆదిమ తెగ ఒక సుసంపన్నమైన సంస్కృతికి, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉండేదని తెలుస్తోంది. కోటలో నాగశేషుడు, శివుడు, హనుమంతుడు, కాలభైరవుడు వంటి ఏకశిలా విగ్రహాలు ఆనాటి శిల్పకళా వైభవానికి నిదర్శనం.

నాయకపోడుల సామాజిక జీవనంలో పద్మనాయక వారసత్వం అనేది కేవలం అధికారం గురించి మాత్రమే కాదు, అది ఒక జాతి ఆత్మగౌరవంతో ముడిపడి ఉంది. శతాబ్దాల తరబడి అడవి బిడ్డలుగా, కొండ కోనలను రక్షించే కావలికారులుగా ఉన్న వీరు, తమ పూర్వీకుల రాజసంస్కృతిని మరువలేదు. తమ కులదైవాలను కొలిచే పద్ధతుల్లో, వీరగాథలను వినిపించే తీరులో ఆ ప్రాచీన పరాక్రమం నేటికీ కనిపిస్తుంది. గాంధారి ఖిల్లా పైన ఉన్న ప్రతి రాయి, ప్రతి చెక్కడం ఈ ఆదిమ తెగ మూలాలను చాటుతుంటాయి. ఈ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, కొండల అమరిక కూడా ఆ కాలపు నాయక రాజుల యుద్ధ తంత్రానికి అనుగుణంగానే మలచబడ్డాయి. ఇది వారి మేధోశక్తికి, నిర్మాణ నైపుణ్యానికి పరాకాష్ట. శత్రువుల రాకను గమనించే నగారా గుండు ఆనాటి రక్షణ వ్యూహాలకు అద్దం పడుతుంది.

లోతుగా విశ్లేషిస్తే, ఈ నాయక రాజుల పాలన కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాలేదు, అది అడవి వనరుల సముచిత వినియోగానికి, పర్యావరణ సమతుల్యతకు ఒక గొప్ప నమూనాగా నిలిచింది. పద్మనాయక రాజులు తమ పరిధిలోని గిరిజన ప్రాంతాలను కేవలం పన్నుల కోసం కాకుండా, వ్యూహాత్మక సైనిక కేంద్రాలుగా మలుచుకున్నారు. నాయకపోడులు తమ సహజాతమైన మెరుపు దాడి యుద్ధ నైపుణ్యాలతో శత్రువులకు సింహస్వప్నంగా మారారు. గాంధారి ఖిల్లాపై చెక్కబడిన శిల్పాలు, అక్కడ నిర్మించబడిన నీటి గుండాలు ఆనాటి సాంకేతిక తెలివితేటలకే కాకుండా, ఒక సంపూర్ణ స్వయం ప్రతిపత్తి కలిగిన వ్యవస్థకు అద్దం పడుతున్నాయి. ఎత్తైన గుట్ట పైన ఉన్నప్పటికీ, ఎండాకాలంలో కూడా నీరు ఇంకిపోని 'నవతుల బావులు' ఆనాటి జల సంరక్షణ పద్ధతులకు సాక్ష్యం.

రాచకొండ కేంద్రంగా సాగిన నాయకపోడుల పరిపాలన తెలంగాణ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం. శత్రుదుర్భేద్యమైన కొండలు, లోయల మధ్య విస్తరించిన రాచకొండ సామ్రాజ్యం ఆనాడు నాయక రాజుల వ్యూహాత్మక చతురతకు నిదర్శనంగా నిలిచింది. ఈ కొండలనే తమ కోటలుగా మలుచుకున్న నాయకపోడులు, ప్రకృతి సిద్ధమైన రక్షణ కవచాల మధ్య సుస్థిరమైన పాలనను అందించారు. ఈ ప్రాంతంలో కొలువై ఉన్న మైసమ్మ తల్లిని వారు తమ కులదైవంగా, రాజ్య రక్షకురాలిగా ఆరాధించేవారు. యుద్ధానికి వెళ్లేముందు నాయక వీరులు మైసమ్మ తల్లికి రక్తాన్ని తర్పణంగా ఇచ్చి 'రణం కుడుపు' నిర్వహించేవారని, ఆ తల్లి మహిమ వల్లనే వారు ఎంతటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా శత్రువులను జయించేవారని జానపద గాథలు చెబుతున్నాయి. నేటికీ రాచకొండ పరిసరాల్లో ఉన్న గుట్టలు, శిథిలమైన కట్టడాలు ఆనాటి పాలకుల పౌరుషాన్ని చాటి చెబుతుండగా, మైసమ్మ తల్లి భక్తుల పాలిట కల్పవల్లిగా, మహిమాన్విత దేవతగా పూజలందుకుంటోంది. ఈ కొండ కోనల్లో ప్రతి రాయి ఆనాటి నాయక రాజుల రాజసంస్కృతిని, ఆధ్యాత్మిక నిష్ఠను మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# ప్రశాంతంగా ముగిసిన ఉత్తర ద్వార దర్శనం

**దర్శనాలపై దాదాపు 93 శాతం భక్తులు సంతృప్తి**
**స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు**
**శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లు రాక**
**మీడియా సమావేశంలో టిటిడి ఛైర్మన్, ఇవోలు వెల్లడి**

**తిరుమల, నినాదం:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ చేసిన ఏర్పాట్లపై భక్తులు విశేష సంతృప్తి వ్యక్తం చేసినట్లు టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు విజయవంతం కావడంతో ఆయన టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు.

స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులందరూ కూడా టీటీడీ కల్పించిన సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని పర్యవేక్షిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతంగా దర్శనం చేయించామని అన్నారు. వైకుంఠ ద్వార దర్శనాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి చెందారని అన్నారు. ఈ పది రోజుల్లో స్వామి వారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు అన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షల మంది దర్శించుకోగా ఈ ఏడాది లక్ష మంది భక్తులకు అదనంగా దర్శనాలు జరిగాయన్నారు. జనవరి 2వ తేది శుక్రవారం రోజు అయినప్పటికీ రికార్డు స్థాయిలో 83 వేల మంది భక్తులకు దర్శనం కల్పించామని అన్నారు. జనవరి 3వ తేది శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం జరిగిందన్నారు. అందుబాటులో ఉన్న 182 గంటల దర్శన సమయంలో 164 గంటల సమయం సామాన్య భక్తులకు కేటాయించడంతో సామాన్య భక్తుల్లో ఆనందం కలిగిందన్నారు. పది రోజుల్లో శ్రీవారి హుండీ ఆదాయం రూ.41.14 కోట్లుగా తెలిపారు. భక్తులకు విక్రయించిన శ్రీవారి లడ్డూల సంఖ్య 44 లక్షలు అన్నారు. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది 10 లక్షల లడ్డూలు అదనంగా విక్రయం జరిగిందన్నారు. దాదాపు 2400 మంది పోలీసులు, 1150 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని అన్నారు.

వివిధ విభాగాల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడిరచారు. తిరుమల, తిరుపతిలో 5 భాషల్లో భక్తులకు అర్థమయ్యేలా 400 ప్రచార బోర్డులు ఏర్పాటు. రేడియో బ్రాడ్ కాస్టింగ్ ద్వారా 5 భాషల్లో వైకుంఠ ద్వార దర్శనాలపై అవగాహన కల్పించామని అన్నారు. తిరుమలలో విద్యుత్ దీపాలంకరణపై భక్తులు విశేష ప్రశంస వచ్చిందన్నారు. తిరుమలలో టీటీడీ విజిలెన్స్, పోలీసులు సమన్వయంతో భక్తులకు ఇబ్బంది కలగకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరుమలలో నీటి కొరత లేకుండా నిరంతరాయం భక్తులకు నీటి సరఫరా చేశామని అన్నారు. ఈ పది రోజుల్లో 33 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ జరిగిందన్నారు. గత వైకుంఠ ద్వార దర్శనాలతో పోల్చితే ఈసారి 9.29 లక్షల మంది భక్తులకు అదనంగా అన్న ప్రసాదాలు పంపిణీ చేశామని అన్నారు. తొలి మూడు రోజులు టోకెన్ కలిగిన భక్తులకే దర్శనం కల్పించడం జరిగిందన్నారు. దర్శన క్యూ లైన్లు, రోడ్లు, మరుగుదొడ్ల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పారిశుద్ధ్య సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిశుభ్రతకు పెద్దపీట వేశామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ యంత్రాంగంతో సమన్వయం చేసుకుని చక్కటి సేవలు అందించిన పోలీస్ యంత్రాంగం, జిల్లా యంత్రాంగం, ఏపీఎస్ ఆర్టీసీ, శ్రీవారి సేవకులు, ఇతర విభాగాలు, మీడియా ప్రతినిధులకు ఛైర్మన్ ధన్యవాదాలు తెలియజేశారు.టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ తిరుమలలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా గతంలో కంటే అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారని చెప్పారు. గత వైకుంఠ ఏకాదశి రోజు 7 లక్షలకు పైగా దర్శించుకుంటే ఈసారి 12 లక్షలకు పైగా భక్తులు దర్శించుకున్నారని తెలిపారు. టీటీడీ భక్తుల కోసం చేస్తున్న సౌకర్యాలను చూసి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్నారని చెప్పారు. అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ వివిధ విభాగాల మధ్య సమన్వయంతో సమయాన్ని సరైన విధంగా వినియోగించుకోవడంతో అనుకున్న దానికన్నా అదనంగా దర్శన సమయం సమకూరడంతో మరింత మంది భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం చేయించేందుకు అవకాశం ఏర్పడిరదని తెలిపారు.

ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్లీపర్ బస్సు ప్రమాదాల నివారణకు చర్యలు

**గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు**
**గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం**

**న్యూఢిల్లీ :**
స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిరదన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడిరచారు.బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జ్ంªన్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడిరచారు. ఈ ªప2ªప టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడిరచారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# హై బీపీ

## ఉన్నవారు ఈ ఆహారాలను తినడంతోపాటు

## ఈ సూచనలను పాటించాలి..!




***ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద అనారోగ్య సమస్యల్లో రక్తపోటు కూడా ఒకటి. ప్రతి సంవత్సరం మే 17 న ప్రపంచ వ్యాప్తంగా రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటారు. అధిక రక్తపోటు సమస్యతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని చెప్పవచ్చు. ఇది ఒక సైలెంట్ కిల్లర్ గా శరీర మొత్తం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అధిక రక్తపోటు కారణంగా మధుమేహం, స్ట్రోక్, గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, బ్రెయిన్ స్ట్రోక్ వంటి అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అధిక రక్తపోటు దాదాపుగా ఎటువంటి లక్షణాలను చూపించదు. తరచూ రక్తపోటును పరీక్షించుకోవడమే సరైన మార్గం. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకారం 120/80 ని రక్తపోటు సాధారణ పరిమితిగా పరిగణిస్తారు. 140 /90 మధ్య పరిధిని ప్రీ హైపర్ టెన్షన్ గా భావిస్తారు. అలాగే 140/90 కంటే ఎక్కువ రీడింగ్ ను గమనిస్తే మీరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని అర్థం.***



**అరటి పండ్లు..**

ఉప్పును అధికంగా తీసుకోవడం, ఒత్తిడి, ధూమపానం, మద్యపానం, నిల్వ ఉంచిన ఆహారాలను తీసుకోవడం వంటి వాటిని రక్తపోటుకు కారణాలుగా చెప్పవచ్చు. ఒక్కసారి ఈ సమస్య బారిన పడితే జీవితాంతం మందులు వాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కనుక మనం రక్తపోటు బారిన పడకుండా చూసుకోవడమే ఉత్తమమైన పని.

రక్తపోటుతో బాధపడే వారు సహజ సిద్ధమైన ఆహారాలను తీసుకోవడం ద్వారా కూడా రక్తపోటును అదుపులో ఉంచుకోవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు మొత్తం ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అధిక రక్తపోటును తగ్గించే ఆహారాల గురించి వైద్యులు వివరిస్తున్నారు. అధిక రక్తపోటుతో బాధపడే వారు అరటిపండును తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అరటిపండులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండును నేరుగా తీసుకోవడంతో పాటు స్మూతీ, మిల్క్ షేక్ వంటి వాటిని తయారు చేసి కూడా తీసుకోవచ్చు.



**పాలకూర..**

పాలకూరను తీసుకోవడం వల్ల కూడా రక్తపోటు అదుపులో ఉంటుంది. దీనిలో పొటాషియంతో పాటు మెగ్నీషియం, క్యాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు ఎముకలు ధృడంగా ఉంటాయి. అలాగే రోజుకు నాలుగు సెలెరీ కాడలను తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. వీటిలో థాలైడ్స్ అని పిలువబడే ఫైటోకెమికల్స్ ఉంటాయి. ఇవి కండరాల కణజాలాన్ని సడలించి రక్తప్రవాహాన్ని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. రక్తపోటును అదుపులో ఉంచడంలో ఓట్ మీల్ కూడా మనకు ఉపయోగపడుతుంది. ఆహారంలో భాగంగా ఓట్ మీల్ ను తీసుకోవడం వల్ల సిస్టోలిక్, డయాస్టోలిక్ ఒత్తిడి రెండు కూడా అదుపులో ఉంటాయి. అవకాడోలలో ఒలీక్ ఆమ్లం ఉంటుంది. వీటితో పాటు ఫోలేట్, పొటాషియం, విటమిన్ ఎ, కె, ఇ, ఫైబర్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది.

**పుచ్చకాయలు..**

పుచ్చకాయను తీసుకోవడం వల్ల కూడా అధిక రక్తపోటు తగ్గుతుంది. ఇందులో ఎల్– సిట్రులైన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. అలాగే పొటాషియం, ఫైబర్, విటమిన్ ఎ వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో దోహదపడతాయి. రోజూ ఒక గ్లాస్ బీట్‌రూట్ ను తీసుకోవడం వల్ల కూడా రక్తపోటు అదుపులో ఉంటుంది. బీట్‌రూట్ లో నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ఉపయోగపడతాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్, ప్రోటీన్, ఫైబర్ వంటివి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. అలాగే రోజూ ఒక గ్లాస్ నారింజ పండు రసాన్ని తీసుకోవడం వల్ల కూడా రక్తపోటును తగ్గించుకోవచ్చు. దీనిలో విటమిన్ సి తో పాటు ఫైబర్ ఉంటుంది. రక్తపోటుతో బాధపడే వారికి నారింజ పండు అద్భుతంగా పని చేస్తుందని చెప్పవచ్చు.

**క్యారెట్లు..**

రక్తపోటును తగ్గించడంలో క్యారెట్ కూడా మనకు దోహదపడుతుంది. క్యారెట్ లో బీటా కెరోటీన్, పొటాషియం అధికంగా ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల గుండె, మూత్రపిండాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇలా సరైన ఆహారాలను తీసుకోవడంతో పాటు ఉప్పును తక్కువగా తీసుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, కనీసం రోజుకు 6 నుండి 8 గంటల పాటు నిద్రపోవడం, కాఫీని తక్కువగా తీసుకోవడం, ఆల్కహాల్ ను, ధూమపానాన్ని మానివేయడం వంటివి చేయాలి. ఇలా చేయడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు భవిష్యత్తులో కూడా రాకుండా ఉంటుంది.



## కృష్ణవేణి విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




**గోదావరిఖని, జనవరి 09 (నినాదం):**
గోదావరిఖని అడ్డగుంటపల్లి కృష్ణవేణి విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి పళ్ళు పోయడం, ముగ్గుల పోటీలు విద్యార్థుల ఉత్సాహంతో సాగాయి. పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు భోగి మంటలు, హరిదాసుల కీర్తనలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరై భోగి పళ్ళు పోసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు వేసిన రంగవల్లులను పరిశీలించి, ఉత్తమ ముగ్గులకు బహుమతులను కరస్పాండెంట్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికి అందం ఇంటి ముందు వేసే ముగ్గుతోనే వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పతంగుల షాపులపై పోలీసుల తనిఖీలు

### నిషేధిత మాంజా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు - వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి

**గోదావరిఖని, జనవరి 9 (నినాదం):**
నిషేధిత చైనా మాంజా విక్రయాలను అరికట్టే దిశగా వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గోదావరిఖని లోని పలు ప్రాంతాలలోని పతంగుల షాపులను పోలీసులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైనా మాంజా నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించారు.



## రెవెన్యూ రికార్డులు అనధికారికంగా నమోదు

### సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ సస్పెండ్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 09 (నినాదం):**
రెవెన్యూ రికార్డులను అనధికారికంగా నమోదు చేసినందుకు గాను ధర్మారం తహసిల్దార్ కార్యాలయం లో డిప్యూటేషన్ పై సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఇంతియాజ్ అలీ సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ధర్మారం తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా డిప్యూటేషన్ పై పని చేస్తున్న ఇంతియాజ్ అలీ గతంలో పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్,రికార్డుల నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెవెన్యూ పహాణిలో పేరు తప్పుగా అనధికారికంగా నమోదు చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కు ఇటీవల సంబంధిత పట్టాదారు అందించిన ఫిర్యాదు పై కలెక్టర్ స్పందించి పెద్దపల్లి తహసిల్దార్ ను నివేదిక ఇవ్వవలసిందిగా ఆదేశించారని, పెద్దపల్లి తహసిల్దార్ అందించిన నివేదిక ప్రకారం రికార్డులను అనధికారికంగా నమోదు చేసినట్లు తేలిందని తెలిపారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీ ను సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## పట్టణంలో జిల్లా కోర్టు భవనాన్ని నిర్మించాలని న్యాయవాదుల ర్యాలీ

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 09 (నినాదం):**
పెద్దపల్లి పట్టణంలో నే జిల్లా కోర్టు భవనాన్ని నిర్మించాలని కోరుతూ శుక్రవారం న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రంగంపల్లి లోని జిల్లా ప్రధాన న్యాయస్థానం నుండి అయ్యప్ప దేవాలయం, మసీదు చౌరస్తా,జండా కూడలి మీదగా కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేసారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలకు పౌష్టికాహారం

### గట్టేపల్లి సర్పంచ్ గుండేటి దేవేందర్- అంగన్వాడి వన్ లో అక్షరభ్యాసం, అన్నప్రాసన

**సుల్తానాబాద్, జనవరి 09(నినాదం):**
అంగన్వాడి కేంద్రాల్లోనే పిల్లలకు పౌష్టికాహారం ల భిస్తుందని గట్టేపల్లి సర్పంచ్ గుండేటి దేవేందర్ స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్మండలం గట్టెపల్లి గ్రామంలో అంగన్ వాడి కేంద్రం1లో అమ ల ఆధ్వర్యంలో పిల్లలకు అక్షరాభ్యాసం అన్నప్రాస న కార్యక్రమంతో పాటు ముందస్తు సంక్రాంతి సం బరాలు నిర్వహించినారు.ఈ అన్న ప్రాసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ గుం డేటి దేవేందర్ మాట్లాడుతూ, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందించి శారీరక దృ ఢత్వాన్ని పెంపొందించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేణుక శ్రీ నివాస్ గౌడ్, హై స్కూల్ హెచ్ఎం అనురాధ, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం విజేందర్ తో పాటు వార్డు సభ్యులు.పుష్పలత,మమత లక్ష్మణ్, సంతోష్, కా లిద్, రమేష్, కవిత రమాకాంత్ తో పాటు ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ నూతన పాలకవ ర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.



## రోడ్డు భద్రత పై అవగాహన పై ర్యాలీ

**మంథని టౌన్ జనవరి 09 (నినాదం):**
రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా భవిష్యత్తులో రోడ్డుప్రమాద రహిత సమాజం నిర్మాణం కోసం న్యాయ సేవాధికారి సంస్థ సమన్వయంతో మంథని పట్టణంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రమాదాలలో మరణాలు నియంత్రించే లక్ష్యంతో గోదావరిఖని టూ టౌన్ , రామగిరి, ముత్తారం, మంథని పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్సైలు , విద్యార్థులు, ఆటో డ్రైవర్లు,వాహనదారులతో కలిసి రహదారి భద్రత న్యాయ పరమైన అంశాలు ట్రాఫిక్ నియమాలపై ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మంథని జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం వల్ల ప్రమాదాలు ఎలా నివా రించవచ్చు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం ప్రాధాన్య త డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎదురయ్యే న్యాయపర మైన సమస్యలపై విద్యార్థులకు, వాహనదార్లకు స్పష్టంగా వివరిం చారు. ఈ ర్యాలీని మంథని కోర్టు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు రహదారి భద్రత నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి రహదారి భద్రత ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## మార్కెట్




### ఆఫీస్‌కు రాకపోతే హైక్స్, ప్రమోషన్స్ ఉండవు..

### ఉద్యోగులకు టీసీఎస్ హెచ్చరికలు

ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. వర్క్ ఫ్రమ్ హోమ్ కు పూర్తిగా స్వస్తి పలకాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే కఠిన నిర్ణయాలను అమలు చేస్తోంది. వర్క్–ఫ్రమ్–ఆఫీస్ విధానాన్ని మరింత కఠినతరం చేసింది. ఇకపై ఉద్యోగులు కచ్చితంగా ఆఫీస్‌కు రావాల్సిందేనని స్పష్టం చేసింది. లేనిపక్షంలో వారి యాన్యువల్ ఇంక్రిమెంట్స్, ప్రమోషన్స్ వంటివి నిలిపివేస్తామని హెచ్చరించింది. ప్రస్తుతం టీసీఎస్ ఉద్యోగులు రోజుకు 9 గంటలు ఆఫీసులో గడపాలి. దేశంలోని ఇతర ఐటీ కంపెనీలు వారానికి రెండు లేదా మూడు రోజులు ఆఫీస్‌కు వస్తే చాలని చెబుతున్నారు. కానీ టీసీఎస్ మాత్రం ఐదు రోజులు కచ్చితంగా రావాలని నిబంధన పెట్టింది. అంతేకాకుండా వేరియబుల్ పే ను కూడా అటెండెన్స్‌తో లింక్ చేసింది. కంపెనీ నిర్ణయంతో సంస్థలోని ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. ఈ నిర్ణయంపై ఉద్యోగులు పలు విధాలుగా స్పందిస్తున్నారు. పెరిగే జీతం కంటే ఆఫీసుకు వెళ్లేందుకు అయ్యే ఖర్చే ఎక్కువ అని వాపోతున్నారు. పెరుగుతున్న అద్దెలు, రవాణా, భోజన ఇతర ఖర్చులను సాకుగా చూపుతూ చాలా మంది వర్క్‌ఫ్రమ్ హోమ్‌కే మొగ్గు చూపుతున్నారు.

### 605 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్..

### వరుసగా ఐదో రోజూ పతనం..

భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజు శుక్రవారం కూడా భారీగా నష్టపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 604.72 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 193.55 పాయింట్లు నష్టపోయాయి. సెన్సెక్స్ 604 పాయింట్ల (0.72 శాతం) నష్టంతో 83,576.24 వద్ద, నిఫ్టీ 193 పాయింట్ల (0.75 శాతం) నష్టంతో 25,683.30 వద్ద ముగిసింది. ఈ వారంలో మొత్తంగా స్టాక్ మార్కెట్లు 2,600 పాయింట్లు నష్టపోయాయి. గడిచిన ఐదు సెషన్లలో మొత్తం 2 శాతంపైగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐల అమ్మకాలు, గ్లోబల్ పాలిటిక్స్ వంటివి భారీ నష్టాలకు కారణమయ్యాయి. రియాల్టీ, కన్స్యూమర్ ప్రోడక్ట్స్ వంటివి అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. భారతీయ మార్కెట్లపై ట్రంప్ నిర్ణయాలు ప్రభావం చూపుతున్నాయి. ట్రంప్ వివిధ దేశాలపై విధిస్తున్న టారిఫ్ లపై నేడు అక్కడి కోర్టు తీర్పు వెలువరించనుంది. ఒకవేళ ట్రంప్ కు అనుకూలంగా తీర్పు వస్తే.. అంతర్జాతీయ మార్కెట్లు మరింత ఒత్తిడిని ఎదుర్కొంటాయి. ట్రంప్ కు వ్యతిరేకంగా తీర్పు వస్తే మార్కెట్లకు ఊరట లభిస్తుంది. ఏషియన్ పెయింట్స్, బీఈఎల్, ఎటెర్నల్, రిలయన్స్, హెచ్ సీఎల్ టెక్నాలజీ సంస్థల షేర్లు లాభాలు చవిచూడగా.. సన్ ఫార్మా, ఎన్టీపీసీ, భారతీ ఎయిర్టెల్, అదానీ స్పోర్ట్స్ వంటివి నష్టపోయాయి.

## తెలంగాణలో రానున్న ప్రభుత్వం బిజెపిదే

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వి పిట్టల దొర మాటలు - కాంగ్రెస్ సర్కార్ ను ప్రజలు బొంద పెడతారు - సర్పంచ్ ల సన్మాన సభలో ఈటెల రాజేందర్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి






**నిర్మల్ ప్రతినిధి (భైంసా) జనవరి 09.(నినాదం):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూటకో మాట మాట్లాడుతూ పిట్టల దొరల వ్యవహరిస్తున్నారని మల్కాజిగిరి ఎం. పి. మాజీ మంత్రి బిజెపి నేత ఈటెల రాజేందర్, బిజె ఎల్పి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భైంసా లోని ఎస్ ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లో బిజెపి సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ల సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా గారడీ మాటలతో కాలం వెల్లడిస్తుం దన్నారు. పెన్షన్ పెంపు, నిరుద్యోగ భృతి ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ ను బొంద పెట్టిన విధంగా, కాంగ్రెస్ సర్కార్ కు గుణ పాఠం చెబుతారని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో బిజెపి ఒక్క సారి అధికారం లోకి వస్తే 25 సంవత్సరాల పాటు పాలిస్తున్న రాష్ట్రాలు ఉన్నాయన్నారు. ముధోల్ విజయం స్ఫూర్తి తో రానున్న అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు. మైనారిటీ ఓట్లను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నకలకు వెళ్తుందే తప్ప చేసింది ఏమి లేదన్నారు. అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మౌనం, సహనం, ఓపిక ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తత్త్వమని అందుకే ముధోల్ నియోజకవర్గం లో 103 స్థానాలు గెలిచారంటే అది ఏక పక్ష తీర్పే నన్నారు. 15 ఫైనాన్స్ నిధుల కోసమే రేవంత్ రెడ్డి ఇష్టం లేకున్నా సర్పంచ్ ఎన్నికలకు వెళ్లారన్నారు. 20 రోజులు గడుస్తున్న సర్పంచ్ లకు చెక్ పవర్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులన్నీ కేంద్రానివని,గ్రామాల అభివృద్ధి వాటి వల్లే జరుగుతుందన్నారు. సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రనిధి అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రి అని బిజెపి సర్పంచ్ ల పట్ల వివక్ష చూపితే కర్రు కాల్చి వాత పెడతామని హెచ్చరించారు. బీజేఎల్పి ఉప నేత పాయల శంకర్, ఎంపి నగేష్, ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ జిల్లా అధ్యక్షులు రితీష్ రాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయి లో మండిపడ్డారు. సర్పంచ్ లకు సన్మానం.. కార్యక్రమం లో ముధోల్ నియోజకవర్గానికి చెందిన సర్పంచ్ లను, ఉప సర్పంచ్ లను వార్డ్ మెంబెర్ లను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శాలువాతో సత్కరించి మెమంటో లు ప్రధానము చేశారు.. కార్యక్రమం ప్రారంభం కంటే ముందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. సన్మాన కార్యక్రమానికి భారీగా జనం సర్పంచ్ ల సన్మాన కార్యక్రమానికి పెద్ద మొత్తంలో జనం రావడంతో సభ సక్సెస్ అయింది. వేలాది మందితో ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ నిండి పోయింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, నాయకులు, పార్టీ బాధ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### హాజరైన సర్పంచ్ లు వీరగోని రమేష్ గౌడ్, జూపల్లి తిరుమలరావు




**సుల్తానాబాద్, జనవరి 09 (నినాదం):**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీమతి డా.గొల్డి బల్బీర్ కౌర్ మాట్లాడుతూ, మన దేశం పండుగలకునిలయమని అందులో ముఖ్యంగా రైతుల పండుగ అతిపెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గర్రెపల్లి గ్రామ సర్పంచ్ వీరగొని రమేష్ గౌడ్ , నర్స య్యపల్లి గ్రామ సర్పంచ్ జూపల్లి తిరుమల రావు పాల్గొన్నారు.భోగి మంటలతో ఈ వేడుకలు ప్రా రంభించి,సంక్రాంతి సాంప్రదాయ వంటకమైన పా ల పొంగలి తయారు చేశారు.విద్యార్థినీ,విద్యార్థు లకు భోగి పండ్లు పోశారు. తర్వాత మధ్యాహ్న సమయంలో బాలికలకు ముగ్గుల పోటీలు, బా లురకు పతంగుల పోటీలు నిర్వహించి బహుమ తులు అందజేశారు. పాఠశాల అభివృద్ధి కార్యక్ర మంలో బాగంగా సర్పంచులను ప్రిన్సిపాల్ ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

## లక్ష్మీనరసింహ కాలనీ అభివృద్ధికి సహకరించండి

### ఎంపీ ఈటలకు వినతి పత్రం సమర్పణ



**జవహర్ నగర్, జనవరి 9 (నినాదం):** బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ లక్ష్మనరసిం హస్వామి కాలనీ అభివృద్ధికి సహకరించాలని లక్ష్మ నరసింహ స్వామి కాలనీ ఫేస్ వన్ అసోసి యేషన్ ప్రతినిధులు శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, సిసి రోడ్లు వర్షాకాలంలో ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు అంగన్వాడీ కేంద్రం మంజూరు, నీటి సమస్య, విద్యుత్ తదితర సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించగా కాలనీవాసుల విన్నపాన్ని సావధానంగా విన్న ఎంపీ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. నిధుల మంజూరుకు కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అధ్యక్షులు ఆర్ సి శ్రీకాంత్, కృష్ణ, కిరణ్ యాదవ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి

## చెక్కులు అందజేసిన కొలన్ హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,జనవరి9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనా రోగ్యం తో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, చికిత్స ఖర్చులకు సరిపడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బులాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. శుక్రవారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలు (చెక్కులు) అందజేశారు. అందులో భాగంగా ఎండి గౌస్ కు 50వేలు,అక్కినబోయిన మణెమ్మ కు 60వేలు,గోడే ఆకాష్ కు 60వేలు,శనిగరం వరుణ్ కుమార్ కు 33,500లు,దప్పు బాబు రావు కు 52,500లు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ-వేస్ట్ సేకరణలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి



### జోనల్ కమిషనర్ చంద్రకళ

**రాజేంద్రనగర్ జనవరి 9 ( నినాదం) :** పరిశుభ్రమైన కాలుష్య రహిత నగరాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా, శంషాబాద్ జోన్ పరిధిలో ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్ వ్యర్థాల) సేకరణ లో అధికా రులు సమన్వయం తో పని చేయాలని జోనల్ కమిషనర్ చంద్రకళ సూచిం చారు. శుక్రవారం శంషాబాద్ జోనల్ కార్యాలయంలో ఈ వేస్ట్ సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చంద్రకళ, డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు తో కలిసి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ప్లాస్టిక్ వ్యర్థాల కంటే ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి , మానవ ఆరోగ్యానికి ,పెద్ద ముప్పుగా పరిణమించాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి వద్ద పేరుకుపోయిన పాత మొబైల్ ఫోన్లు, ఛార్జర్లు, కంప్యూటర్ భాగాలు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఇష్టానుసారంగా పారవేయకుండా, మున్సిపల్ యంత్రాంగం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేకరణ కేంద్రాలకు అప్పగించాలని ఆమె కోరారు. ఈ-వేస్ట్ నిర్వహణ: పర్యావరణాన్ని రక్షించేందుకు శాస్త్రీయ పద్ధతిలో ఈ-వేస్ట్ రీసైక్లింగ్ చేయాల్సిన అవసరాన్ని అధికారులకు, ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈఈ , ఏఎంసీ రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు.

## యువత ఉద్యోగాల కోసం ఎదురు

## చూడకుండా వ్యాపార రంగంలో రాణించాలి

### మొబైల్ షాప్ ను ప్రారంభించిన కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, జనవరి 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ ఫేస్ 1 లో, శివాల యం రోడ్ లో, భవాని మొబై ల్స్ షాప్ ప్రారంభోత్సవానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లా డుతూ, యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని స్వయం ఉపాధి సాధించాలని మరికొంతమందికి ఉపాధి కల్పించాలని సూచించారు.యువత వ్యాపార రంగంలో రాణించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సహకారాన్ని అందిపు చ్చుకొని, వారు ఎంచుకున్న రంగంలో ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ ఫేస్ 1 సంక్షమ సంఘం అధ్యక్షులు బిజిలి కృష్ణ, అయోధ్య నగర్ సంక్షమ సంఘం మాజీ అధ్యక్షులు మాద రమేష్, కాంగ్రెస్ పార్టి నాయకులు పురుషోత్తం,ఊరడి మల్లికార్జున్, జిట్టా బలవంత రెడ్డి, పోతరాజ్ మహేందర్ కుమార్, భవాని మొబైల్స్ ప్రొప్రైటర్స్ నరేందర్, సాయి పాల్గొన్నారు.

## నాగారం డివిజన్ సత్యనారాయణ

## కాలనీలో ముగ్గుల పోటీ సంబరాలు



**కీసర, నాగారం డివిజన్, జనవరి 9 (నినాదం) :** కీసర, నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీలో జరిగిన ముగ్గుల పోటీ బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపెల్లి నరసింహులు యాదవ్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కీసర మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, నాగారం మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంత రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, గోగుల వెంకటేష్, కాలనీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రెడ్యా నాయక్, రంగారెడ్డి, నాగరాజు, కావ్య, అలువెని, కాలనీ మహిళలు, అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కొడంగల్ మున్సిపాలిటీ లో ముస్లిం లకు చైర్మన్ వైస్

## చైర్మన్ పదవులు కేటాయించాలి : ఎస్ ఎం గౌసన్



**కొడంగల్, జనవరి 09(నినాదం):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు కేటాయించాలని కొడంగల్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్ డిమాండ్ చేశారు.కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి, కొడంగల్ మున్సిపాలిటీ లలో ఏదైనా ఒక మున్సిపాలిటీ లో ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని కోరారు.ముస్లిం మైనారిటీ లను కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకోవడం సరికాదని అన్నారు.

# ప్రపంచస్థాయి విద్యా కేంద్రంగా

# భారత్ లోని బిట్స్ పిలాని : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

### ప్రపంచ స్థాయి విద్యకు అగ్రగామి భారత్

### ఘనంగా అంతర్జాతీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జవహర్ నగర్, జనవరి 9 (నినాదం):** ప్రపంచ స్థాయి విద్యకు లక్ష్యంగా భారత్ చేస్తున్న ప్రయాణంలో అగ్రగామిగా బిట్స్ పిలాని విద్యాసంస్థ నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. బిట్స్ పిలానికి చెందిన ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2026 ఎడిషన్ను శుక్రవారం హైదరాబాదులోని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఘనంగా ప్రారంభమైంది .ఈ సదస్సును గవర్నర్ ప్రారంభించారు. అనంతరం విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ, బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ పేరెన్నిక గల సంస్థ అని నాణ్యమైన విద్యకు నిలయంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారాల సెక్రటరీ దాన కిషోర్, బిజిఎం 2026 చైర్ పర్సన్ అనిత సాకూర్ ,బిట్స్ గ్రూప్ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వి .రామ్ గోపాల్ రావు, ఇన్వెంటర్స్ క్యాపిటల్ పార్ట్నర్స్ ఏంజెల్, ఇన్వెస్టర్ కన్వర్రేకి బిజిఎం 2026 చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మయూర్ పాట్నాల తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి గవర్నర్కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ బిట్స్ పిలానీ సంస్థ పేరండి గల తరాలుగా నూతన ఆవిష్కరణలు నైతిక



విలువలు నాయకత్వ లక్షణాలు భయంలేని జిజ్ఞాసను పెంపొందిస్తుందని తెలిపారు. నేడు విద్య ఒక కీలక మలుపుతో కృత్రిమ మేధను డేటా సైన్స్ ఆటోమేషన్ డిజిటల్ మార్పులు విద్యావ్యవస్థను మౌలికంగా మలుస్తున్నాయన్నారు. భవిష్యత్తు కల కాదని విద్య ఆరోగ్యం పరిశ్రమలు మానవ విజ్ఞానాన్ని ప్రభావితం చేస్తున్నాయని తద్వారా విద్య కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా మార్పులకు అనుగుణంగా ఎదుగుదల సామర్థ్యం జీవితాన్ని నేర్చుకునే దృక్పథన్ని అలవర్చుందని తెలిపారు. ఏఐ డేటానువిశ్లేషించగలదు నిర్ణయాలు తీసుకోగలదు కానీ మానవ విచక్షణ నైతికత సృజనాత్మకత కరుణకు ఇది ప్రత్యామ్నాయం




కాదని విద్యా లక్ష్యం యంత్రాలతో పోటీ పడడమే కాకుండా సమాజానికి సాంకేతికతకు దారి చూపగల మానవ విలువలను బలోపితం చేయడం ఎంతో అవసరమన్నారు. అనంతరం దాన కిషోర్ మాట్లాడుతూ సాంకేతికత నాణ్యమైన విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వర్క్ ఫోర్స్ డెవలప్మెంట్ డిజిటల్ ట్రాన్స్మిషన్ నిరంతర అభ్యాసంలో బిట్స్ వంటి సంస్థలు జాతీయ భాగస్వామిగా సహకరిస్తున్నాయని తెలిపారు. బిజిఎం 2026 చైర్పర్సన్ అనిత సాకూర్ మాట్లాడుతూ ఈ సదస్సు వివిధ తరాల మధ్య సహకారానికి ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. మొదటిరోజు ముగింపు సభలో కవ్వాలి ప్రదర్శనతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## రేషన్ షాప్‌లను ఆకస్మిక

## తనిఖీ చేసిన కార్పొరేటర్



**అల్వాల్, జనవరి 9 (నినాదం):** అల్వాల్ డివిజన్ తోని రేషన్ షాపులను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రేషన్ షాపులలో స్టాక్ రిజిస్టర్. తూకం విధానం నిత్యవసర వస్తువులు నాణ్యత లబ్దిదారుల రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధన కచ్చితంగా పాటించాలని సరియైన తూకం చేస్తూ శుభ్రత తో అన్ని రేషన్ షాపులు రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి అంతరాయం జరగకుండా చూడాలని కార్పొరేటర్ డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ నాయకులు సాజిత్, సిబ్బంది పాల్గొన్నారు

## జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి అభివృద్ధి

### పనులపై చర్చించిన మాజీ ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్, జనవరి 9 (నినాదం):**మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుక్రవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ను కలిశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి జోనల్ కమిషనర్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వినతి పత్రం అందజేసి వాటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వర్క్స్, కమ్యూనిటీ హాల్లు,పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసీ కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ ను కోరారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం



గౌడ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా పాలనా సౌలభ్యం కోసం కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేసి, 24డివిజన్లను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గత 10ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ పూర్తిగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారాని విమర్శించారు.

## బాల్ బ్యాట్మెంటన్‌లో బంగారు

## పతకం సాధించిన గొట్టికె ఆనంద్




**వికారాబాద్,జనవరి 9 (నినాదం):** బాల్ బ్యాట్మెంటన్ లో బంగారు పతకం సాధించడం సంతోషంగా ఉందని గొట్టికే ఆనంద్ తెలిపారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎనికే పల్లి గ్రామం నుండి అంతర్జాతీయ స్థాయి వరకు వెళ్ళడం శుభపరిణామం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట మండలంలోని ఎనికేపల్లి గ్రామానికి చెందిన గొట్టికె ఆనంద్ మన్నెగూడ లోని కేశవరెడ్డి పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. గత నెల నవంబర్ లో 7 ,8 ,9 నాడు ఢిల్లీలో జరిగిన బాల్ బ్యాట్మెంటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయిలో నిర్వహించిన సెలక్షన్స్ లో ఆనంద్ సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈనెల జనవరి 1 నుండి 5 వరకు నేపాల్ దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ బాల్ బ్యాట్మెంటన్ లో బంగారు పతకం సాధించడం జరిగింది. ఇందులో భారత్ ఘనవిజయం సాధించింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ పట్టుదలతో జిజ్ఞాసతో ప్రయత్నం చేస్తే ఏదైనా సాధించగలం అన్నారు. భారత్ తరపున ఆడటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు క్రీడారంగంలో రాణించాలని చెప్పారు. క్రీడారంగంలో కూడా అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాభిమానులు ఆనంద్ ను అభినందించారు.

## సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్

**వికారాబాద్, జనవరి 9(నినాదం ):** రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జిల్లా ప్రజలు తమ స్వగ్రామాలకు, ఇతర పట్టణాలు, దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ ప్రజలకు శుక్రవారం పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు, అపార్ట్మెంట్లు, గ్రామాలు, పట్టణాల్లో గస్తీ పెంచి, రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు




చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షతంగా తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అదేవిధంగా పొరుగువారికి లేదంటే సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ , నిబందనలు ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షతంగా పండుగలను జరుపుకోవచ్చని ఆమె తెలిపారు.

## ప్రతి సోమవారం అన్నదాతలకు.. సజావుగా అన్నదాన కార్యక్రమం

### మేడ్చల్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో

### టిఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ

**జవహర్ నగర్, జనవరి 9 (నినాదం):** తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ - మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం అన్నదాతలకు సజావుగా అన్నదాన కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని టిఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ



భగవంతుని ఆశీస్సులు, మిత్రుల ప్రోత్సాహం, దాతల సహకారంతో ప్రతి సోమవారం నిర్వహిస్తూ 10 విడతలు పూర్తి చేసుకున్నామని 11 వ విడత జనవరి 12వ తారీకు నాడు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ కార్యాలయం కు వచ్చే వృద్దులు, వికలాంగులు, మహిళలు సందర్శకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలిపారు.ఈ పుణ్య కార్యక్రమానికి చేయూతను అందించే దాతలు మీ శక్తి మేరకు విరాళాన్ని 90320 88236 నెంబర్ కు ఫోన్ పే / గూగుల్ పే ద్వారా అందించి మేము నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్టు ఇంద్రపాల సత్యనారాయణ తెలిపారు.

# రేవంత్ రెడ్డి రైతులపై కక్షగట్టి పనిచేస్తున్నాడు

### హస్తం గుర్తు కాస్త మొండి హస్తం అయింది

### సిద్దిపేట నియోజక వర్గంలో

### 22వేల మంది కి రుణమాఫీ కాలేదు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జనవరి 9,(నినాదం):సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మేట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ని శుక్రవారం సందర్శించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ రైతులకు కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేసిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కలలు నేడు నిజమైన సందర్భంగా చాలా ఆనందంగా ఉంది.అన్నారు. కరోనా వచ్చిన కూడా కెసిఆర్ రైతు బంద్ ఆపలేదు అన్నారు.రైతులకు నీళ్ల బాధ లేకుండా చేసిండు కేసీఆర్ అని కేసీఆర్ హయాంలో ఎరువుల కొరత లేదు. అన్నారు వ్యవసాయాన్ని అద్భుతంగా తీర్చి దిద్దారు అన్నారు రెండేళ్ల కాంగ్రెస్ పాలన లో వ్యవస్త అస్తవ్యస్తమైంది అన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ 12గంటలకు మించి రావడం లేదన్నారు.కాంగ్రెస్ యూరియా కోసం యాప్ లు పెట్టి రైతులను ఇబ్బందులు పెడుతుంది..అన్నారురేవంత్ రెడ్డి రెండు పంటలకు రైతు బంద్ ఎగొట్టాడు.అన్నారు.వానకాలం పంట



600కోట్ల బోనస్ పెండింగ్ పెట్టింది.అన్నారు రెండేళ్ల లో ఒక్క గజం కాళేశ్వరం కాలువ తవ్వలేదు, 5కోట్లు ఖర్చు చేస్తే కాలువల ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చు.అన్నారు రెండు ఎండ్లలో పంటల బీమా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.అన్నారు.కొంతమంది కాంగ్రెస్ నేతలు ఆయిల్ పామ్ మేమే చేసినము అని మొండి వాదన చేస్తున్నారు..అని 25మార్చి 2021లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పెట్టడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది అన్నారు.నేడు జిల్లాలో 14075ఎకరాల ఆయిల్ పామ్ తోట కొనసాగుతుంది.అన్నారు. నర్మేట లో 65ఎకరాల్లో 300 కోట్లతో 13ఏప్రిల్ 2022లో ఫ్యాక్టరీ శంకుస్థాపన చేసాం అన్నారు



సిద్దిపేట జిల్లాలో 8వేల ఎకరాల నుండి 80వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పెరిగింది. అన్నారుసిద్దిపేట నియోజక వర్గంలో 22వేల మంది కి రుణమాఫీ కాలేదు. అన్నారురేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్నాడు. అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి , సర్పంచ్ శనిగరం స్వాతి బాబు , మాజీ ఎంపీటీసీ కూతురు రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నార

# కిలిమంజారోపై రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

### సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పలమడ

### హితేష్ అరుదైన ఘనత

**రాజేంద్రనగర్ జనవరి 9( నినాదం) :** కిలిమంజారో పై రెపరెపలాడిన త్రివర్ణ పతాకం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పలమడ హితేజ్ అరుదైన ఘనత సాధించారు. సాధించాలనే సంకల్పం ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించారు నార్సింగికి చెందిన పలమడ హితేష్. వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అయిన హితేష్, పర్వతారోహణపై ఉన్న మక్కువతో ప్రపంచంలోనే నాలుగో అత్యంత ఎత్తయిన శిఖరం మౌంట్ కిలిమంజారో ను విజయవంతంగా అధిరోహించారు. హితేష్ మాజీ భారత వైమానిక దళ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి పలమడ రమణ కుమారుడు. తండ్రిలో ఉన్న దేశభక్తి, క్రమశిక్షణను పుణికిపుచ్చుకున్న హితేష్, అత్యంత కఠినమైన వాతావరణ పరిస్థితులను తట్టుకొని ఆఫ్రికా ఖండంలోని అత్యున్నత శిఖరంపై అడుగుపెట్టారు. శిఖరాగ్రాన మన భారత జాతీయ పతాకాన్ని సగౌరవంగా ఎగురవేసి దేశ ఖ్యాతిని చాటారు. ఈ సందర్భంగా స్థానికుల హర్షం వ్యక్తం చేశారు అలకాపూర్ రోడ్ నెం. 16 నివాసి అయిన హితేష్ సాధించిన ఈ ఘనత పట్ల స్థానికులు , మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి అరుదైన విజయాన్ని సాధించడం మనందరికీ గర్వకారణం" అని కొనియాడారు. సాఫ్ట్‌వేర్ రంగంలో తీరిక లేని పని ఒత్తిడిలోనూ, పర్వతారోహణ వంటి సాహస క్రీడలో రాణించడం యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు అభినందించారు. హితేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.





## 18 సంవత్సరాలు నిండనివారు
# వాహనం నడిపితే కఠిన చర్యలు
### జిల్లా అదనపు స్పెషల్ జడ్జి కెవి.చంద్రశేఖర రావు

**మిర్యాలగూడ జనవర 9(నినాదం):**
మిర్యాలగూడ 18 సంవత్సరాలు నిండని యువకులు డ్రైవింగ్ చేసినట్లయితే వాహనాలను సీజ్ చేసి, బండి ఇచ్చిన పేరెంట్స్కు కూడా శిక్ష పడుతుందని, ఇటువంటి వారికి అపరాధ రుసుముతో పాటు జైలు శిక్ష కూడా విధించబడుతుందని మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు రోడ్డుపైకి వచ్చి వాహనాలు నడపటం నేరమని ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలన్నారు. దీనివలన వాహనదారులు సురక్షితంగా ఉండటంతో పాటు రోడ్డుపై ప్రయాణించే ఇతర ప్రయాణికులకు కూడ క్షేమంగా ఉంటుందన్నారు. అవగాహన సదస్సులో ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి లావణ్య రాణి, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ్ విద్యార్థులకు అనేక చట్టపరమైన విషయాలపై అవగాహన కలిగేలాగా మాట్లాడారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ ధర్మానాయక్, సీనియర్ న్యాయవాది ఏ.నరేందర్రెడ్డి, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి




**సూర్యాపేట ప్రతినిధి జనవరి 9 (నినాదం)**
సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రాల ప్రజలు జరుపుకుంటారని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి .వెంకటేశులు అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మన సంస్కృతిని పెంపొందిస్తాయని సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటి ముందు రంగు రంగు ల ముగ్గులతో గంగిరెద్దు విన్యాసాలు వివిధ రకాల వంటలతో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తూ సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు . భారతజాతి గర్వించదగ్గ వ్యక్తి వివేకానందుడని ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముగ్గుల పోటీలో గెలిచిన విద్యార్థినిలకు బహుమతులను అందజేసి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు
# టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి
### టీ.ఎస్ యు.టి.ఎఫ్.జిల్లా కార్యదర్శి గేర నరసింహ డిమాండ్




**మునుగోడు, జనవరి 9 (నినాదం):**
మండల పరిధిలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం. ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్{ఎఐజెఎసిటిఓ}. పిలుపు మేరకు యు ఎస్ పి సి తరపున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా మొదటి దశ కార్యక్రమం పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా, ఆలిండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ జిల్లా బాధ్యులు గేర నరసింహ మాట్లాడుతూ , సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులందరూ అన్ని అర్హతలతోనే ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు కావున 2010 ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు ఈ టెట్ నిర్వహించడం వలన ఆర్థికంగా మానసికంగా ఉపాధ్యాయులు చాలా నష్టపోతున్నారు. కావున నూతన జాతీయ విద్యా విధానాన్ని సవరణ చేసి టెట్టు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆల్ ఇండియా జాక్టో దేశవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ, జాతీయ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక ఉపాధ్యాయుల కూడా ఓటు హక్కు కల్పించాలని వారికి ఓటుని ఇవ్వకపోవడం ఉపాధ్యాయ వర్గాన్ని అవమానించినట్టుగా భావిస్తున్నామని, కావున ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ కూడా ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల మూసివేతను ప్రభుత్వ మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ నారాయణ,టి.ఎస్ యు.టి.ఎఫ్. మండల ఉపాధ్యక్షులు కున్రెడ్డి సుధాకర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు జాల బాలరాజ్, పద్మావతి, నాగమణి, జ్యోతి,సతీష్ కుమార్, విజయలక్ష్మి, అఫీజా బేగం, శరత్, స్వాతి, విశాలాక్ష్మి, కోటయ్య ,రేణుక, వెంకన్న, ధనలక్ష్మి శైలజ మరియు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని




**మహాదేవపూర్ జనవరి 9, (నినాదం):**
ఈ ఎల్ టి ఏ ఒలంపియాడ్ ఇంగ్లీష్ టెస్టులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థిని రాళ్ల బండి అంజలి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన టెస్టులో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన విద్యార్థిని తో పాటు ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బాలరాజు, విశేష కృషి చేసినటువంటి ఉపాధ్యాయ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలోఈనెల 24న హైదరాబాద్ లో జరిగే ఈ ఎల్ టి ఏ ఒలంపియాడ్ టెస్ట్ లో విద్యార్థిని పాల్గొంటుందని ఆయన వివరించారు.

## ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు
# దాడులు నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి జనవరి 9(నినాదం):**
ప్రజలకు సురక్షితమైన ఆహారాన్ని అందించడంలో భాగంగా ఆహార భద్రత అధికారులు హోటల్లు, దాబాలు, తినుబండారాలు, ఆహార ఉత్పత్తుల కేంద్రాలపై విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆహార భద్రత అధికారులు జిల్లాలోని అన్ని పాఠశాలలు,హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు ,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల నుండి ఆహార శాంపిల్లు సేకరించాలని ఆదేశించారు. కాంట్రాక్టు కాటరింగ్ ఉన్న ప్రతి సంస్థ నుండి ప్రతినెల ఒకసారైనా శాంపిల్లు సేకరించాలని ,ఆహార నాణ్యత ,పౌష్టికాహార విలువలను తనిఖీ చేయాలన్నారు. ఒకవేళ ఎవరైనా కల్తీ ఆహారం అమ్ముతున్నట్లయితే కేసులు నమోదు చేయాలని చెప్పారు. ప్రజలు కల్తీ ఆహారం వల్ల అనారోగ్యం పాలు కాకుండా ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అలాగే అన్ని పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్సులు జారీ చేయాలని,మే చివరి నాటికి జిల్లాలోని అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికెట్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ ధ్రువపత్రం జారీ విషయమై ఎంఈఓ లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల తో సమావేశం నిర్వహించి దరఖాస్తు, శిక్షణ ఇవ్వాలని, కాంప్లెక్స్ హెచ్ఎంలు హెడ్మాస్టర్లకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే రహదారి 65 జాతీయ రహదారిపై ఉన్న హోటల్లు ,దాబాలను ఆకస్మిక తనికీలు, దాడులు నిర్వహించి ఆహారాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. ఇదివరకు కేసులు నమోదు చేసిన వారికి నోటీసులు జారీ చేయాలని, పాఠశాలల్లో ఆహార వస్తువుల భద్రత, నిలువ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని,కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి తో పాటు, ఏరియా ఆసుపత్రుల లో, సంబంధిత సూపరింటిండెంట్లు, అందరితో కలిపి నెలకు ఒకసారి విధిగా సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా జైలులో సైతం ఎఫ్ ఎస్ ఐ లైసెన్స్ ఇవ్వాలని అన్నారు. సంక్రాంతి ని దృష్టిలో ఉంచుకొని 65వ జాతీయ రహదారిపై హోటల్లు, దాబాలలో నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసే విధంగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అదనపు ఎస్పీ రమేష్,అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ,సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# మిర్యాలగూడలో రోడ్డు ప్రమాదం
### ముగ్గురు మృతి , తీవ్ర గాయాలు

**మిర్యాలగూడ జనవరి 9 (నినాదం):**
రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు సంఘటన మిర్యాలగూడ బైపాస్ రోడ్ లో శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మ1 మిర్యాలగూడ పట్టణ 1వ సిఐ నాగభూషణరావు తెలిపారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం లోని ఈదులగూడ చౌరస్తా వద్ద శుక్రవారం తెల్లవారుజామున పట్టణ సమీపంలోని నార్కెట్పల్లి అద్దంకి ఈదలగూడెం చౌరస్తా హైదరాబాద్ వైపు నుండి పాలిష్ బండలతో వస్తున్న డీసీఎం వ్యాను వహీరాబాద్ వైపు నుండి వస్తున్న సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి . డీసీఎంలో ఉన్న టైల్స్.. కూలీల మీద పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. 108లో క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద స్థలానికి చేరుకున్న మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజుక్రేన్



సహాయంతో రహదారిపై నుండి లారీని.. డీసీఎంని తొలగింపజేసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసుకున్న పట్టణ 1వ పోలీసులు దర్యాప్తు తెలిపారు .

## రబీ పంట సాగు కోసం పాఖాల
# నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

**నర్సంపేట జనవరి 9(నినాదం) :**



నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని పాఖాల సరస్సు ఆయకట్టు కింద రబీ పంట సాగు కోసం పాఖాల నీటిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లాంఛనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఖాల సరస్సు కింద మొత్తం 18,193 ఏకరాలకు గాను 16,972 ఏకరాలకు తైబందిని ఖరారు చేయడం జరిగిందన్నారు. వేసవిలో తక్కువ కాలంలో చేతికొచ్చే వరి వంగడాన్ని ఎంచుకోవాలని తెలిపారు. సాగు నీటీని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. నిధులు కేటాయించి కాలువలలోని చెత్త,చెదారాన్ని తొలగించడం జరిగిందన్నారు.రూ130 కోట్లతో కాలువల లైనింగ్ మే నెల నుంచి ప్రారంభించి వర్షాలు పడేలోపు 60 శాతం పనులు పూర్తి చేస్తామన్నారు. మిగతా చివరి ఆయకట్టు వరకు పనులను వచ్చే సంవత్సరం రబీ సాగు లోపు పూర్తి చేస్తామని తెలిపారు. రైతన్నల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నంగునూరి రమేష్ ,ఎంపీడీవో డాక్టర్ అద్వైత , ఎఫ్ ఆర్ ఓ రవికిరణ్ , ఐబీ ఈఈ సుదర్శన్ రావు, డిఈ రమేష్ ,మనోహార్ స్వామి , నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరిహరిబాబు ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్ రెడ్డి, వివిద గ్రామాల సర్పంచ్ లు జాడీ అచ్యుతం , దనసరి సురేష్ , బానోత్ సునితబాలక్రిష్ణ , ఎలగందుల రాజు ,మూడు దేవేందర్ ,బోడ రమేష్ ధారవత్ మంజుల దేవేందర్ ,బోడ విజయరవి, పెసరురాణి , పిండి అనూషకుమార్ ,జాటోత్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ లు కుదురు సారయ్య , అరెసంపత్ పలువురు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలను పరిష్కరించి
# 12న ఓటర్ జాబితా ప్రచురించాలి
### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 9 (నినాదం)**
జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఓటర్ జాబితాపై వచ్చిన అభ్యంతరాల్ని పరిష్కరించి ఈ నెల 12 వ తేదీన వార్డు వారీగా తుది ఓటర్ జాబితా ప్రచురించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ మునిసిపల్ ఎన్నికల కార్యాచరణ సంసిద్ధత గురించి మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ఓటర్ జాబితాపై వచ్చిన అభ్యంతరాల్ని పరిష్కరించి ఈ నెల 12న వార్డుల వారీగా ఫోటోలతో కూడిన తుది ఓటర్ జాబితా ప్రచురించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈనెల 16వ తేదీన పోలింగ్ కేంద్రం వారీగా తుది ఓటర్ జాబితా ప్రదర్శించాలని సూచించారు. ఓటర్ల వార్డు మ్యాపింగ్ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే సరిచేయాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత ఓటర్లు ఎవరైనా ఓటర్ జాబితాలో నమోదయి ఉంటే వారిని అన్ మ్యాప్ చేయాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో అధికారులు అత్యంత పారదర్శకంగా పనిచేయాలని సూచించారు. ఆయా మున్సిపాలిటీలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించేలా సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించి కావలసిన ప్రాంతాలను, భవనాలను గుర్తించి సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో సకల సౌకర్యాలు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ప్రతి ఒక్క కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ విధంగా మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# వారంలోగా లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించకపోతే ఉద్యమం

### 100 కోట్లతో 362 ఇండ్లను నిర్మించిన బిఆర్ఎస్
### రెండేళ్లు కావస్తున్న లబ్ధిదారులకు అందించని కాంగ్రెస్
### పర్యవేక్షణ లోపంతోనే మున్సిపాలిటీ వ్యవస్థ అస్తవ్యస్తం



**కోదాడ,జనవరి 9(నినాదం):**
వారం రోజుల్లోగా బాలాజీ నగర్ లో టిఆర్ఎస్ హయాంలో 100 కోట్లతో నిర్మించిన 362 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అప్పగించకపోతే.. లబ్ధిదారులతో కలిసి ఉద్యమం నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్ల యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు... నిర.. శుక్రవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పటి కలెక్టర్ పర్యవేక్షణలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయిందని ప్రజల అవసరాలకు అనుగుణంగా సమీపంలోనే విద్యుత్ సబ్ స్టేషన్, హెల్త్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామని అయినప్పటికీ ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించకపోవడం దారుణం అన్నారు.. 50 లక్షలతో విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తే లబ్ధిదారులు ఇళ్లకు చేరవచ్చని అయినప్పటికీ ఇక్కడ ప్రాతినిధ్య వహించే మంత్రిఉత్తమ్ పద్మావతి దంపతులు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు... అసెంబ్లీ సమావేశాలలో మంత్రి ఉత్తం వె లువరించిన. పి పి టి కి 85 లక్షల ఖర్చు అయిందని అందులో సగం ఖర్చు పెడితే లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.... ప్రజలకు తక్షణ అవసరమైన సమస్యలు పరిష్కరించకుండా నిరుపయోగమైన ఉత్తమ పద్మావతి ఎత్తిపోతల ప్రాజెక్టు మాత్రం వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. ఈ మంజూరు ఎందుకో ఇక్కడ ప్రజలందరికీ తెలుసునన్నారు...... కోదాడ మున్సిపాలిటీ పరిధిలో జనాభాకు అనుగుణంగా శానిటేషన్ సిబ్బందిని తమ హయాములో పెంచినప్పటికీ ప్రస్తుత వారిని అకారణంగా విధులనుండి తొలగించిన ఫలితంగా పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తమైందన్నారు.... ఉత్తం దంపతులకు నియోజకవర్గ సమస్యలు పట్టడం లేదని, ప్రజలు తమ గోడును వివరించుకునేందుకు సమయం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు ..... సమస్యల పరిష్కారానికి అనివార్యమైన పరిస్థితిలో లబ్ధిదారులతో కలిసి ఉద్యమ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ పరిశీలనలో టిఆర్ఎస్ నాయకులు షేక్ నయం హనుమాన్ నాయక్ మాజీ కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్ మామిడి రామారావు అలవాల వెంకట్ మేదరి లలిత కర్ల సుందర్ బాబు పిట్టల భాగ్యమ్మ దొంగరి శ్రీనివాస్ చలిగంటి వెంకట్ రవి చినబాబు రాణి లబ్ధిదారులు పాల్గొన్నారు

# గురుకులాలలో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి
### గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ ముజీబుద్దీన్



**మిర్యాలగూడ జనవరి 9(నినాదం):**
2026 –27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో ప్రవేశాలకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులు ఈనెల 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని మిర్యాలగూడ మండలం అవంతిపురం తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల బాలురు ప్రిన్సిపాల్ ఎండి.ముజీబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నివాస ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, పరీక్ష రుసుం 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సూచించారు. 5వ తరగతి పరీక్షలతో పాటు 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్లను కూడ భర్తీకి అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22 ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మున్నూరు కాపులంతా ఏకం కావాలి



**మిర్యాలగూడ జనవర్ 9 (నినాదం):**
సమస్యల పరిష్కారానికి మున్నూరు కాపులంతా ఏకం కావాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ట్రెజరర్ కంచి సత్యనారాయణ. నియోజకవర్గ ఇన్చార్జి పందిరి వేణు అన్నారు.. సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. సంఘ బలోపేతానికి పార్టీలకు అతీతంగా కాపులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నేతి వెంకటేశ్వర్లు. నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి నాగులపల్లి శ్యాంసుందర్. గౌరవాధ్యక్షులు చామల కేశవులు. ఉపాధ్యక్షులు మారబోయిన చంద్రయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల చంద్రశేఖర్. కటాల రాంబాబు. గంధం సైదులు. Bm నాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ ఎల్ కే పాఠశాలలో సంక్రాంతి సంబరాలు




**సూర్యాపేట ప్రతినిధి జనవరి 9( నినాదం)**
సూర్యాపేట పట్టణంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఎస్ఎల్ కె పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు. పండుగలు మన సంస్కృతిని పెంపొందిస్తాయని చిన్న పెద్ద తేడా లేకుండా పతంగులు ఎగరవేసు సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లగిశెట్టి శ్రీలక్ష్మి, సిద్దు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్కు దూరంగా ఉండాలి
### - వివేకానంద స్ఫూర్తితో విజయాలు సాధించాలి
### - సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్



**కోదాడ,జనవరి 09(నినాదం):**
యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక విజన్ కళాశాలలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, ఆన్లైన్ బెట్టింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత స్వామి వివేకానంద ఆదర్శాలను అనుసరించి క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొ న్నారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలు, న్యాయ సూత్రాలను తెలుసుకొని భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా మారాలని సూచించారు. చట్టాలపై అవగాహనతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. దుర్వసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కళాశాల ప్రిన్సిపాల్ జి. సైదయ్య, వైస్ ప్రిన్సిపాల్ అంజద్, డైరెక్టర్లు షరీఫ్, అశోక్, సైదిరెడ్డి, సాదిక్, సీతారాం, శ్రీనివాసరావు, న్యాయవాదులు యడ్లపల్లి వెంకటేశ్వర రావు, ఎస్.వి. చలం, జె. సీతారామరాజు, షేక్ రహీమ్, మండల లీగల్ సర్వీస్ సభ్యులు మౌనిక, పర్వీన్, శైలజ, లావణ్య, కోటయ్య, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ లో క్రీడా టార్చ్ ర్యాలీ

**మహాదేవపూర్ జనవరి 9, (నినాదం):**




చీఫ్ మినిస్టర్ కప్ 2026 క్రీడలు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపే క్రీడా టార్చ్ ర్యాలీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఐఓసీఎల్ పెట్రోల్ బంకు నుండి బస్టాండ్ చౌరస్తా వరకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పి ఈ టి, పిడీలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులతో ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, కాటారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని నిర్మల, సర్పంచ్ హసీనా బాను, తహసిల్దార్ రామారావు, మండల పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, ఎంపీఓ భవాని, పంచాయతీ సెక్రటరీలు, వార్డు సభ్యులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల సమన్వయంతో నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 09.(నినాదం):** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం పెద్ద ఎత్తున నిర్మల్ ఉత్సవాల్లో పాల్గొనే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. నిర్మల్ జిల్లా చరిత్ర తెలియజెప్పేలా కార్యక్రమాలు ఏర్పాటుచేయాలన్నారు. ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించబోయే నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటిస్తూ, ప్రజాప్రతినిధులను, ప్రముఖులను ఆహ్వానించాలని చెప్పారు. సంతకాల బోర్డు, సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలన్నారు. పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ప్రజల నుంచి స్వీకరించిన సూచనలను పరిశీలించారు. ఉత్సవాలకు వచ్చే సందర్శకుల సంఖ్యను ముందుగా అంచనా వేస్తూ, అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, అగ్నిమాపక అధికారి శివాజీ, ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు



**మంథని, జనవరి 9( నినాదం):** మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరము పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ఆదిత్య హాస్పిటల్ కేకే క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ కళ్యాణి కుక్కడపు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిరీష పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణము కలకలలాడింది. ఈ సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలోముందస్తు సంక్రాంతి వేడుకలు



**మంథని టౌన్ జనవరి 09 (నినాదం):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం ఐక్యుఏసి, ఎన్ఎస్ఎస్, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీలను, మ్యూజికల్ చైర్, టికిల్ స్టిక్కింగ్ మొదలైన ఫన్ గేమ్స్ లలో విద్యార్థినులు ఆసక్తితో పాల్గొన్నారు. ఆనంతరం జానపద పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలతో కళాశాల ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ చాట్ల పరిశయ్య , ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, సాంస్కృతిక విభాగం కోఆర్డినేటర్ సతీష్, కళాశాల మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ మానస అధ్యాపకులు అమర్నాథ్, ముకుం ధం, ఫర్జానా, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్ శ్రీధర్ బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, రాజు, దుర్గరాజు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరికి చూపు

### సదాశయ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాత కుటుంబానికి సత్కారం

**గోదావరిఖని, జనవరి 09 (నినాదం):** మరణానంతరం కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని నేత్రదానం ద్వారా ఎన్టీపీసీ నర్రశాలపల్లికి చెందిన మామిడి రాయలింగు నిరూపించారు. ఇటీవల మృతి చెందిన రాయలింగు నేత్రాలను ఆయన కుటుంబ సభ్యులు దానం చేయడంతో ఇద్దరికి చూపు లభించింది. ఈ మహత్తర నిర్ణయంతో మామిడి రాయలింగు కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా శుక్రవారం రాయలింగు నివాసంలో సదాశయ ఫౌండేషన్, రామగుండం,కమాన్పూర్ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. నేత్రదాత భార్య లక్ష్మి, కూతురు రేణుక, కుమారులు కుమారస్వామి, సత్యనారాయణలను అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డి. మాధవరావు, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోపు ఐలయ్య యాదవ్ చేతుల మీదుగా సత్కారించారు..వక్తలు మాట్లాడుతూ... అన్ని దానాల్లోకెల్లా నేత్రదానం అత్యంత గొప్పది. ఒకరి మరణం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపడం మహా పుణ్యమని కొనియాడారు. మరిన్ని కుటుంబాలు నేత్రదానం వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వాల్యా హరీష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రమణ రెడ్డి, బీజేపీ రామగుండం నియోజక వర్గ ఇంచార్జి కందుల సంధ్యారాణి, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఎథిక్స్ కమిటీ సభ్యులు పందిళ్ళ శ్యామ్ సుందర్, ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజ్ కుమార్, జర్నలిస్టులు జక్కం సత్యనారాయణ, డి.చంద్రశేఖర్, బైరం సతీష్, రవి, రఘు, దబ్బేట శంకర్, సాగర్, నాగరాజు, కెనడి, చారి, కృష్ణ, శివ, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి రఘురామ్ తోపాటు మాజీ కౌన్సిలర్ కల్వచర్ల క్రిష్ణవేణి, కాంగ్రెస్ నాయకుడు రహీం, సేవా సమితి సభ్యురాళ్ళు బిల్లా శ్రీదేవి, రమ్యా యాదవ్ , స్వప్న, శైలజ, స్వరూప పాల్గొన్నారు.



# రేపే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- మంత్రుల పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలన
- హెలిప్యాడ్, సభా వేదిక పరిశీలించిన జిల్లా కలెక్టర్
- జూనియర్ కళాశాల మైదానంలో బహిరంగ సభ
- 633 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ
- పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలి



**గోదావరిఖని, జనవరి 09 (నినాదం):** రామగుండం లో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రేపే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి మంత్రుల పర్యటన సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హెలిప్యాడ్, గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ వేదిక, అలాగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రామగుండంలో నిర్మించిన 633 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్నారని, మంత్రుల టూర్ షెడ్యూల్ త్వరలో ఖరారవుతుందని తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా గోదావరిఖని జూనియర్ కళాశాల మైదానంలో 633 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు, 479 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, 576 మంది నిరుపేదలకు ఇంటి స్థల పట్టాలను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేయాలని, సభ నిర్వహణకు అవసరమైన బ్యారికేడ్లు, సౌండ్ సిస్టం, వేదిక, త్రాగునీరు తదితర మౌలిక వసతులు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల వివరాలు, ప్రొసీడింగ్స్ కాపీలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డీసీపీ రామ్ రెడ్డి, ఆర్డీఓ గంగయ్య, ఏసీపీ రమేష్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ డి.వేణు - జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 09 (నినాదం):** జిల్లాలో సమ్మక్క సారలమ్మ జాతర పనులు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్ర వారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది వద్ద,అంతర్గాం గోలివాడ సుల్తానాబాద్ లోని నీరుకుల్ల వద్ద నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,మన జిల్లాలో గోదావరిఖని,గోలివాడ,నీరుకుల్ల ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు 5 లక్షల పైగా భక్తులు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని,జాతర నిర్వహణకు సంబంధించి జాతర కమిటీకు సంపూర్ణ సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జనవరి 28 నుంచి జనవరి 31 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని,అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయ వంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు.జాతర సందర్భంగా పారిశుద్యం నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అవసర మైన మేర అదనపు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహించు ప్రదేశంలో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించాలని,శుభ్ర పర్చడానికి వ్యక్తులను నియమించాలని, ప్రతి రోజు చెత్తను శుభ్రపర్చుట,స్నానాలు ఆచరించడానికి షవర్స్,స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని,విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని అన్నారు. అలాగే విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని,గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.జాతర జరుగు 4 రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలో అందుబాటులో ఉంచాలని,అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పుణ్య స్నానాలు చేసే ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.ల ఆహ్వానం,


పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు,నిర్వహణ వంటి పనులు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు కుమార స్వామి, జిల్లా అధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, సింగరేణి, ఎన్టిపిసి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న బొమ్మల కొలువు

- ఇల్లందు క్లబ్‌లో పండుగ వాతావరణం
- సంప్రదాయ బొమ్మలతో ప్రత్యేక ఆకర్షణ

పల్లె సంస్కృతి, ఆధ్యాత్మికత ప్రతిబింబించిన బొమ్మల ప్రదర్శన

**గోదావరిఖని, జనవరి 09 (నినాదం):** రామగుండం రీజియన్ వన్ ఏరియా ఇల్లందు క్లబ్‌లో లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఘనతను చాటింది.ఈ కార్యక్రమానికి సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) సతీమణి ఎల్.వి. మాలతి సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ.ఎం) తిరుమల్ రావు, డైరెక్టర్స్ కె. విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, పద్మ తిరుమల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఊరేగింపుతో అతిథులు కార్యక్రమానికి రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది. బొమ్మల కొలువులో వైకుంఠ ద్వారాలు, పల్లెటూరి జీవనం, చేదా బావి, పొలాలు, భోగి పండ్ల వేడుకలు, సమ్మక్క–సారలమ్మ, నవగ్రహ వనా లు, రాశి వనాలు, దశావతారాలు, గరుడ ప్రవేశం వంటి అంశాలు ఎంతో ఆకట్టుకునేలా ఏర్పాటు చేశారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు ప్రతిబింబించే పురాతన పనిముట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణపతి పూజ, పాలు పొంగింపు కార్యక్రమాలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. లేడీస్ క్లబ్ సభ్యులు ఏర్పాటు చేసిన దశావతారాల థీమ్ బొమ్మల కొలువు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మికతతో, పండుగ వాతావరణాన్ని సృష్టించిందని అతిథులు ప్రశంసించారు.



ఈ కార్యక్రమంలో ఆర్జీ.1,2,3 జియంలు డి. లలిత్ కుమార్, మధుసూదన్, ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, రెస్క్యూ జియం శ్రీనివాస రెడ్డి, , త్రిప్తి అంబర్ కిషోర్ జా కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీమణి, ఆర్జీ.1,2,3 ఎ.యల్ పి , ఇతర ఏరియాల జియంల సతిమణులు బి. వనజ వెంకటయ్య, ఎస్. తిరుమల, సుప్రియ సుజోయ్ మజుందర్, కె. వాణి శ్రీనివాస రెడ్డి, ఎన్. అలివేణి సుధాకర రావు, ఉమ శ్రీనివాస్, వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, సునీత రాజేశ్వర్ రెడ్డి, లక్ష్మీ రఘు కుమార్ , అధికారులు, లేడీస్ క్లబ్ సెక్రటరీ శిరీష చంద్రశేఖర్, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులతో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉషోదయ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గోదావరిఖని, జనవరి 09 (నినాదం):** గోదావరిఖని రమేష్ నగర్ లోని ఉషోదయ హైస్కూల్ లో విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాల్లో రంగవల్లులతో అందంగా ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అదేవిధంగా భోగి పండుగకు ప్రతీకగా భోగి మంటలు వెలిగించి, పాలు పొంగించి సంప్రదాయాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలతో పాఠశాల పండుగ వాతావరణంతో కళకళలాడాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంక్రాంతి ప్రాముఖ్యతను చాటుతూ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం ఈ రంగవల్లుల పోటీల్లో ఎస్. అనూష ప్రథమ బహుమతి, కే. శిరీష ద్వితీయ బహుమతి, అనూష తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ కొత్త శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి, భాగ్యలక్ష్మి, శైలజ, ఎడ్విన్, కిషోర్‌లతో పాటు పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పోషకులు పాల్గొన్నారు.

## రంగవల్లులు వేయడం సాంప్రదాయ సంరక్షణకు ప్రతిక

ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమేష్ – అలరించిన రంగవల్లుల పోటీ



**సుల్తానాబాద్, జనవరి 09 (నినాదం):** రంగవల్లులు వేయడం సాంప్రదాయ సంరక్షణకు ప్రతిక అని ఐతరాజ్ పల్లి సర్పంచ్ దీకొండ భూమే ష్ స్పష్టం చేశారు. ప్రతిరోజు ముగ్గులు వేయడం లో ఆరోగ్య, ఆధ్యాత్మికమైన అనేక రహస్య కోణా లు దాగి ఉన్నాయని అన్నారు. శుక్ర వారం సుల్తా నాబాద్ మండలం ఐత రాజ్ పల్లి పాఠశాలలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముందస్తుగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ దీకొండ భూమేష్ మాట్లా డుతూ, ముగ్గు లు వేయడం ద్వారా సాంప్రదాయ సంరక్షణతో పా టు విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. కనుమరుగవుతున్న పండగలను పా ఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పండగల విశిష్ట తను తెలపాలని ఉపాధ్యాయులకు సూచించా రు. జిల్లాలో మొదటి ఐదు ఉత్తమ పాఠశాలల్లో ఒకటిగా ఉండడం ఉపాధ్యాయుల కృషే అని, పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉం టూ సహకరిస్తానని అన్నారు. అంతకు ముం దు భోగి మంటలు బోగిపండ్ల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తోపాటు ప్రధానోపాధ్యాయురాలు పి రజిని, ఉపాధ్యాయులు డి రవీందర్, వి తిరుపతి రెడ్డి, ఎన్ శ్రీలత,ఎం వెంకటస్వామి ,టి తిరుపతి రావు, అంగన్వాడి ఉపాధ్యాయులు డి శ్రీలత, ప్రమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు కె అనూష తల్లిదం డ్రులు , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

### నిరుపేదలైన ఆర్యవైశ్యులకు అండగా నిలవాలి



**సుల్తానాబాద్, జనవరి 09 (నినాదం):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి107ఏ జిల్లా నూ తన కార్య వర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రా మకృష్ణ హాజరయ్యారు. వాసవి క్లబ్ ఇంటర్నేషన ల్ ఎల్లప్పుడు నిరుపేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ వారికి సంక్షేమ పథకాలను అందజేయడం లో ముందు ఉంటుం దని చెప్పారు. జిల్లా గవర్నర్గాపుల్లూరి బాలమో హన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం నూతన గవర్నర్ ను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఇంటర్నేషనల్ ప్రో గ్రాం కోఆర్డినేటర్ గా అల్లంకి లింగమూర్తి ,జిల్లా జా యింట్ సెక్రటరీలుగా కాసంసత్యనారాయణ ,ఎ ల్లంకి రాజన్న ,జిల్లా ఇంచార్జి (ఉమెన్ ఎంపవర్మం ట్) బాదం వాణి ,జిల్లా ఇంచార్జి (సర్వీస్)యాం సాని రమాదేవి, జోన్ చైర్మన్ అల్లంకి హరిష్ కు మార్, వాసవి క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షులు రామి డి రవీందర్ ,ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రావణ్ కుమార్, కోశాధికారి పుల్లూరి రమేష్ ఉపాధ్యక్షు లు తొడుపునూరి రాజేంద్రప్రసాద్, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షురాలు ఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శి నార్ల మాధవి, కోశాధి కారి కొమురవెల్లి చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశా రు. గవర్నర్ శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



**మంథని, జనవరి 9 (నినాదం):** మంథని మండలం సురయ్యపల్లి గ్రామంలో పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నారని విచారణ జరిపి నిర్వాహకులు బొద్దుల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన రైతు దుబ్బాక ఓదెలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి 40 కిలోల వడ్ల బస్తాకు 41.50 కిలోల తూకం వేసి జోకుతున్నారని, ఒక్కొక్క రైతు నుండి 50 కిలోల నుంచి 100 కిలోల వరకు వడ్లు మంచిగా లేవని తరుగు పేరిట కటింగ్ చేసి డబ్బులు రైతుల ఖాతాలో కొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంవత్సరం అతివృష్టి వలన రైతులకు పంటలు రాక పెట్టుబడి కూడా ఎల్లక అనేక ఇబ్బందులు పడుతుండగా మార్కెట్ కు వచ్చిన రైతులను పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు దోచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు బొద్దుల శ్రీనివాస్ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని మార్కెట్ కు తీసుకువెళ్లి దాన్యన్ని తరుగు తీసిన ప్రకారం అమ్ముకోవాలని లేకుంటే ఇంటికి తీసుకువెళ్లాలని బెదిరిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చినట్లు డబ్బులు కట్ చేసి రైతులకు కొట్టిస్తున్నాడని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సురాయ్యపల్లి పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.


## క్రికెట్ క్రీడాకారులకు టీషర్టులు పంపిణీ



**మంథని, జనవరి 9( నినాదం):** మంథని మున్సిపాలిటీ పరిధిలో శ్రీపాద కాలనీ లోని శుక్రవారం మాజీ వార్డు సభ్యులు ఆకుల కవిత శ్రీనివాస్ ఆధ్వర్యములో టీషర్టు లు పంపిణీ చేశారు. శ్రీపాద కాలనీ 11టీం ఆధ్వర్యములో శ్రీపాద కాలనీ మెగా టోర్నమెంట్ ఈ నెల 8వ తేదీన నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 11టీం క్రీడా కారులు 24 మంది యువకులకు జెర్సీ టీషర్టులు అందజేశారు. అదే విధంగా టోర్నమెంట్ కి అవసరం అయినటువంటి స్టేజీ, సౌండ్ సిస్టమ్ తో పాటు క్రీడాకారులకు సదుపాయాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ కొత్త శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండా పాపారావు, మూల పురుషోత్తం రెడ్డి, మెడివెల్లి చిన్న, టోర్నమెంట్ ఆర్గనైజర్లు రాకేష్, రాజేష్,రవి, ధనుంజయ్, నితిన్, కళ్యాణ్ , క్రీడాకారులు బన్నీ,నవీన్, జావేద్ గణేశ్,సాయి,రాకేష్,వంశీ,యశ్వంత్,రాజశేఖర్,భాస్కర్,మారుతి, మని, ఆరిఫ్ , మణికంఠ, సాయి, సేమంతుల మల్లేష్, నరేష్ లు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం

- రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి
- జిల్లా రవాణా అధికారి రంగారావు



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 09 (నినాదం):** మండలంలోని రంగాపూర్ గ్రామంలో గురువారం గాయత్రి కళాశాల ఎన్ఎస్ఎస్ ఐదవరోజు శిబిరంలో భాగంగా ముఖ్య అతిథులుగా జిల్లా రవాణా అధికారి రంగారావు,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదం నింపు తుందని అన్నారు.నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని నేడు యువత చాలా మంది మద్యం తాగి మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వారి వల్ల 18 నుండి 45 సంవత్సరాలు ఉన్నవారు ప్రతి సంవత్సరం కొన్ని వేలాదిమంది క్షతగాత్రులు అవుతున్నారని గుర్తు చేశారు. హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించడం వల్ల 60 శాతం మన ప్రాణాలు రక్షించుకోవచ్చు అని సూచించారు. మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదని ముందు వచ్చే పెద్ద వాహనాలను ఓవర్టేక్ చేయరాదని జీబ్రా లైన్స్ గమనించి పాదాచారులను గమనిస్తూ జాగ్రత్తగా రోడ్లపై వాహనాలు నడపాలని సూచించారు.ఈ విషయాలను గ్రామంలో ఉన్న ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో ముఖ్య అతిధులు రంగారావు,మధు మొక్కలు నాటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత మొక్కలు నాటించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ.శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఏ సమద్, ఉపాధ్యాయులు ఆమని, కుమార్,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**రోడ్డు భద్రతపై విద్యార్థులు, యువత అవగాహన కలిగి ఉండాలి**

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** శుక్రవారం పోలీసు శాఖ, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల రోజుల జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి బుల్లెట్ వాహనాలపై హెల్మెట్ ధరించి వాహనాల ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ నుండి శ్రీపురం చౌరస్తా , అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో యువకులు, ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,అజాగ్రత్తతో వాహనాలు నడపడంతో దేశవ్యాప్తంగా ప్రతి రోజుకు 3500 మంది రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులు, పెద్దలు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని కోరారు. హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం అధికంగా ఉందని తెలిపారు. యువత రోడ్డు ప్రమాదాల్లో మరణించడం వల్ల కుటుంబాలు తీరని దుఃఖానికి గురవుతున్నాయని, ఇది సమాజానికి కూడా పెద్ద నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. మద్యం సేవించి లేదా మత్తు పదార్థాల ప్రభావంతో వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని తెలిపారు. మద్యం, మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని చెప్పారు. యువత నిషేధిత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం కొనుగోలు చేసినప్పుడే తప్పనిసరిగా హెల్మెట్ కొనుగోలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు తీసుకురావాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో ప్రతిరోజు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి తనకు ఫోన్లు వస్తుంటాయని, వాటిని నివారించేందుకు యువకులు తప్పనిసరిగా రోడ్డు నియమ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా కాకుండా జీవితాలను కుటుంబ ఆర్థిక వ్యవస్థలను రోడ్డు ప్రమాదాలు తీవ్రంగా నాశనం చేస్తాయని తద్వారా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు సీటు బెల్టు ధరించి వాహనాలను నడపాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు ప్రజలకు ఉచితంగా హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి చిన్న బాలు, డి.ఎస్.పి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, ఆర్టీవో నెంబర్ ఎద్దుల గోపాల్ రెడ్డి, రవాణా శాఖ అధికారులు అనుప్ రెడ్డి, మధు పోలీసు అధికారులు సంబంధిత శాఖల అధికారులు, పాత్రికేయులు యువకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ బల్దియాపై బీజేపీ జెండా ఎగురవేస్తాం

**నిజామాబాద్ పేరును ఇందూరుగా మార్చుతాం**

**కవిత కొత్త పార్టీకి సీఎం రేవంత్ రెడ్డి ఫండింగ్**

**నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 9 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికలలో గతం కంటే 15 శాతం అధిక శాతం సీట్లు గెలుస్తామని, బల్దియాపై బీజేపీ జండా ఎగురవేయడం ఖాయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ విలేకరులతో గత బల్దియా ఎన్నికలప్పుడే మేయర్ పీఠం మిస్ అయిందని, ఈసారి బల్దియా పై బిజెపి జండాను ఎగురవేయడం ఖాయమన్నారు. తొలి బల్దియా సమావేశంలోనే నిజామాబాద్ పేరును ఇందూర్ గా మార్చివేసేందుకు తీర్మాణం జరిపి ప్రభుత్వానికి పంపుతామన్నారు. నిజాం అనే పేరు వలనే నిజాంసాగర్ కు నీళ్లు లేక వెలవెలబోతుంది, నిజాం షుగర్ మూతపడిందని, నిజామాబాద్ నగరం అభివ-ద్ధి కాలేదన్నారు. బల్దియా ఎన్నికలలో బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలకు ఓటు వేసే ముందు ప్రజలు అలోచన చేయాలన్నారు. ఇప్పటి వరకు జరిగిన దేవలప్ మెంట్ ను చూసి ఓటు వేయాలని అన్నారు. డిఎస్ హయంలో ఒకే ఒక్క పై ఓవర్ కట్టారని నేను ఎంపిగా గెలిచిన తరువాతనే జిల్లాలో ప్లై ఓవర్ లు కడుతున్నామని తెలిపారు. బోధన్ లోప్లై ఓవర్ శంకుస్థాపన చేసి ఏళ్లు గడుస్తున్నా పనులు ముందుకు సాగుతాలేవని అక్కడ ఎమ్మెల్యే సుధర్శన్ రెడ్డి నిద్రలో ఉన్నారని విమర్శించారు. దేశంలో ఉపాధి హామీ చట్టంలో సమూల మార్పులు చేసి జీ రాంజీ అని పేరు పెడితే ప్రతిపక్షలకు వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ దేవుని పేరును రాజకీయంగా వాడుకుంటుందని అ పార్టీని రాముడే కాపాడాలని ఎంపి ధర్మపురి అరవింద్ అన్నారు. జీ రాం జీ ద్వారా 120 రోజులు సాధరణ ప్రజలకు, 150 రోజుల పని అదివాసీలకు, గిరిజనులకు కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రామ పంచాయతీకి అవసరమైన అన్ని పనులను తీర్మాణం ద్వారా చేసుకుని పని కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ఉపాధి హామీ పనులు కల్పించని యెడల జాబు కార్డు ఉన్నవారికి భ్రుతి కల్పించడం ప్రభుత్వం గ్యారంటి అన్నారు. కేంద్రం 60 శాతం నిధులు, రాష్ట్రం 40 శాతం నిధుల ద్వార ఈ పనులు జరుగుతాయని పారదర్శకంగా చెల్లింపుల కోసం పనులకు జీయో ట్యాగింగ్ తో పాటు ఆదార్ కార్డు అనుసంధానం చేస్తు పని చేసిన వారి ఖాతాలోనే ప్రతి వారం నేరుగా డబ్బులు జమ అవుతాయని అన్నారు. కల్వకుంట్ల కవిత తెలంగాణ లో రాజకీయ పార్టీ పెట్టడం వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నాడని, ఫండింగ్ అయనే చేస్తున్నాడని ఎంపి ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. కేసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ నిధులు మింగేసి పైసలు లేవని మొత్తుకుంటే ఎక్కడి నుంచి వస్తాయని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, నాయకులు పోతన్ కర్ లక్ష్మనారాయణ, నాగోళ్ల లక్ష్మ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

**కోదాడ, జనవరి 9(నినాదం):** కోదాడ పట్టణంలోని లోటస్ ఐఐటి నీట్ ఫౌండేషన్ పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగ్దేవి విద్యాసంస్థల చైర్మన్. బాణాల వసంత వెంకటరెడ్డి, హాజరయ్యి ముగ్గుల పోటీలు ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన మహిళా మణులకు, పాల్గొన్న మహిళలందరికీ ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నందకిషోర్, సింధు, పాఠశాల ప్రిన్సిపల్ డి సైదులు యాదవ్, కరస్పాండెంట్ రామారావు, డైరెక్టర్స్ కే



చంద్రశేఖర్, తుమ్మల అంజయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆకట్టుకున్న ముగ్గులు

**మిర్యాలగూడ జనవరి 9 (నినాదం) :** అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హరిజనవాడలో శుక్రవారం విద్యార్థి నిలు వేసిన ముగ్గుల పోటీలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా సంస్కృతి సాంప్రదాయాలకు



విద్యార్థులకు తెలియజేసేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించగా రంగురంగుల కలర్స్ విద్యార్థులు పలు ముగ్గులను వేసి ఉపాధ్యాయుల కాలనీవాసుల, ప్రశంసలు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మౌనిక,ఉపాధ్యాయురాలు నసీమాఉన్నిసాబేగం, శారద తోపాటు అంగన్వాడి టీచర్, ఆయా, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## యాక్షన్ మోడల్‌లో.. సమంత సూపర్బ్



చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది..' అంటూనే ఫుల్ యాక్షన్ మోడ్‌లో అదరగొడుతున్నారు సమంత. ఆమె ప్రధానపాత్రలో నందిని రెడ్డి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. తాజాగా ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సమంత అమాయకంగా కనిపిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో తనదైన శైలిలో నటించారు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు ఈ వీడియో ఆధారంగా తెలుస్తోంది. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు.

## కుర్రకారుకు హాట్ ట్రీట్

'అఖండ' సినిమాతో ప్రగ్యా జైస్వాల్ ఫేట్ మారిపోయిందనడంలో అతిశయోక్తి లేదు. ఆ మూవీ ఇచ్చిన సక్సెస్‌తో ఆమెకు టాలీవుడ్‌లో ఫుల్ పాపులారిటీ ఏర్పడింది. ఆ తర్వాత వచ్చిన 'డాకు మహారాజు' కూడా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించడంతో ప్రగ్యా పేరు మాస్ సర్కిల్స్‌లో మరింత బలంగా వినిపించింది. ఇక ఇటీవల విడుదలైన 'అఖండ-2' కూడా హిట్ టాక్ తెచ్చుకోవడంతో ఆమె కెరీర్ పూర్తిగా కొత్త మలుపు తిరిగిందని చెప్పొచ్చు. బాలకృష్ణ సినిమాలకు ఆమె లక్కీ చార్మ్‌గా మారిందనే మాటలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రగ్యా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా తెరకెక్కుతున్న 'టైసన్ నాయుడు' సినిమాలో నటిస్తోంది. ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఉండగా, ఇందులో ప్రగ్యా పాత్ర కథకు కీలకంగా ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. వరుస హిట్స్‌తో అవకాశాలు క్యూ కడుతుండటంతో ఆమె జోరు ఏమాత్రం తగ్గడం లేదు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రగ్యా స్పీడ్ పెంచింది. తరచూ స్టైలిష్, హాట్ ఫొటోలు షేర్ చేస్తూ నెట్టింట ట్రెండింగ్‌లో ఉంటోంది. తాజాగా, ప్రగ్యా పొట్టి నిగ్గర్‌లో దర్శనమిచ్చి ఫొటోలు అభిమానుల్లో హీట్ పెంచాయి. గ్లామర్ లుక్‌లో ఆమె ఇచ్చిన ట్రీట్‌కు సోషల్ మీడియా కుర్రకారు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మొత్తానికి ప్రగ్యా జైస్వాల్ పేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది.




## మొసలి బొమ్మలతో.. ప్రభాస్ అభిమానుల సందడి



ప్రభాస్ నటించిన 'ది రాజాసాబ్' నేడు ప్రేక్షకుల ముందుకొచ్చి సందడి చేస్తోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటి నుంచి మొసలి మీమ్స్ సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. నేడు ఈ చిత్రం విడుదల కావడంతో కొందరు అభిమానులు ఏకంగా మొసలి బొమ్మలను థియేటర్‌లలోకి తీసుకెళ్లి హంగామా చేస్తున్నారు. ÷-లక్లైమాక్స్‌లో ప్రభాస్ మొసలితో ÷ట్ చేసే సన్నివేశం థియేటర్‌లో వచ్చే సమయంలో ఆ బొమ్మలతో స్క్రీన్ వద్దకు వెళ్లి దాన్ని రీక్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి. అయితే కొందరు మాత్రం ఇవి ఏఐతో చేసిన వీడియోలంటూ కామెంట్స్ పెడుతున్నప్పటికీ ఈ సినిమా విడుదల సందర్భంగా మొసలి మాత్రం హైలైట్ అవుతోంది. 'ఎవర్రా మీరంతా..', 'ఇది మొసళ్ల పండగ' అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.

## శివకార్తికేయన్ పరాశక్తి నేడు విడుదల



శివకార్తికేయన్ హీరోగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'పరాశక్తి' ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు తాజాగా సర్టిఫికేట్‌ను జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సినిమా 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమ నేపథ్యం ఉన్నందున, తొలుత సెన్సార్ బోర్డు 23 కట్స్ సూచించినప్పటికీ, రివైజింగ్ కమిటీ పరిశీలన తర్వాత కొన్ని మార్పులతో క్లియరెన్స్ లభించింది. సుమారు 162 నిమిషాల నిడివి ఉన్న ఈ పీరియాడిక్ పొలిటికల్ డ్రామాలో శివకార్తికేయన్ కాలేజీ విద్యార్థిగా కనిపించనున్నారు. ఈ సినిమా తమిళ వెర్షన్ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే తెలుగులో సంక్రాంతి సినిమాల రద్దీ మరియు థియేటర్ల లభ్యత తక్కువగా ఉన్న కారణంగా, తెలుగు వెర్షన్ విడుదలను జనవరి 23కి వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో జయం రవి, అథర్వ మురళి కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌కు ఇది 100వ సినిమా కావడం విశేషం.

## ఫర్వాలేదనిపించుకున్న రాజాసాబ్

బాహుబలి తర్వాత లార్జర్ దేన్ లైఫ్ తరహా సినిమాలతోనే ప్రయాణం చేస్తున్నారు ప్రభాస్. ఫ్యాన్స్ ఆయనను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్' అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ సబ్జెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి అల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ. నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్



బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది. సత్య పాత్ర రాజ్ మహాల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్ పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహాల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది.కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యూజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు. ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ÷ట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపోతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయితే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణెళిష్, సప్తగిరి, ప్రభాస్ శ్రీను, సత్య.. అక్కడక్కడ నవ్వించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787